ప్రజా వెలుగు
E-DIGITAL NEWS

# సరస్ మేళాకు కొనసాగుతున్న ప్రజల రద్దీ

డ్రై ఫ్రూట్ వ్యాపారం, డీపీఆర్ ల తయారీ పై శిక్షణ



గుంటూరు, జనవరి 15:- స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక సాధికారతకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నల్లపాడు రోడ్డులోహొహొరెడ్డి కళాశాల సమీపంలో జరుగుతున్న సరస్ మేళా అఖిలభారత డ్వాక్రా బజార్ కు గురువారం ప్రజల రద్దీ కొనసాగింది. ఉదయం నుంచే ప్రజలు ప్రజలు పెద్ద ఎత్తున మేళాలు సందర్శించి, వస్తువులను కొనుగోలు చేశారు. సాయంత్రం ప్రజల సంఖ్య మరింతగా పెరిగింది. దేశవ్యాప్తంగా విభిన్న రాష్ట్రాల నుంచి వచ్చిన స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులు నాణ్యతతో ఉండటంతో ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. నగర ప్రజలతోపాటు , పరిసర గ్రామాల ప్రజలు, సమీప జిల్లాల ప్రజలు  కుటుంబ సమేతంగా, ఇరుగుపొరుగు వారితో కలిసి మేళాను సందర్శిస్తున్నారు. మేళా ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచటం, మంచినీరు అందుబాటులో ఉండటంతో సందర్శకులు జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్నారు. ఎమ్యూజ్మెంట్ పార్కులో పిల్లలు ఎంజాయ్ చేస్తుండగా, ఫుడ్ కోర్ట్ లో విభిన్న ప్రాంతాల ఆహార పదార్థాలను రుచి చూస్తున్నారు.డ్రై ఫ్రూట్ వ్యాపారం, డీపీఆర్ ల తయారీ పై శిక్షణ మేళా లోని శిక్షణా కేంద్రంలో గురువారం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం లడఖ్ నుంచి వచ్చిన రాష్ట్ర కోఆర్డినేటర్ రజియా బెటల్ డ్రై ఫ్రూట్స్ వ్యాపారం, ప్రాసెసింగ్ చేసి ఇతర ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ అవకాశాలపై స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. పరిశ్రమల శాఖ డిఆర్పి రామయ్య స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలకు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ( డీపీఆర్) తయారు చేసుకుని విధానమును, ప్రభుత్వం రాయితీతో అందించే రుణాలకు దరఖాస్తు చేసుకునే ప్రక్రియ గురించి తెలియజేశారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాలు తయారు చేసుకున్న ఉత్పత్తులను ఈ కామర్స్ లో మార్కెటింగ్ ఉన్న అవకాశాలు, ప్రయోజనాలను, దీనికి వాల్ మార్ట్ అందిస్తున్న ప్రోత్సాహకాలను  ఫ్లిప్ కార్ట్ ప్రతినిధి ప్రసాద్ తెలియజేశారు.

# గుంటూరు కమిషనర్‌గా మయూర అశోక్





గుంటూరు మునిసిపల్ కమిషనర్‌గా కె.మయూర్ అశోక్ నియమితులయ్యారు. విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన బదిలీపై గుంటూరు వస్తున్నారు. ఇప్పటి వరకు కమిషనర్‌గా పనిచేసిన పి.శ్రీనివాసులు కొత్తగా ఏర్పాటైన మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2018 బ్యాచ్‌కు చెందిన మయూర్ అశోక్ గతేడాది విశాఖపట్నం జెసిగా బాధ్యతలు చేపట్టారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా కూడా బదిలీ అయ్యారు. ఆమెను పల్నాడు

జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. ఆమె స్థానంలో తెనాలి సబ్ కలెక్టర్‌గా ఇంకా ఎవరినీ నియమించలేదు. పల్నాడు జాయింట్ కలెక్టర్ పోస్టు ప్రస్తుతం ఖాళీగా ఉంది జిల్లా కలెక్టర్ కృతికా శుక్లానే జెసిగా కూడా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2024 ఆగస్టులో గుంటూరు కమిషనర్‌గా పి.శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. బుడమేరు వరదల సందర్భంగా ఖర్చు పెట్టిన రూ.9 కోట్ల వినియోగంపై పెద్ద దుమారం చెలరేగింది. ఈ అంశంపై వైసిపి పెద్ద ఎత్తున విమర్శలు దాడి చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వైసిపి నాయకులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ కేసు ప్రస్తుతం విచారణ దశలో ఉంది. మరోవైపు అభివృద్ధి పనులకు సంబంధించి ఎమ్మెల్యేలకు, కమిషనర్‌కు మధ్య వివాదాలు ఏర్పడ్డాయి. ఒక దశలో గుంటూరు నగర పరిధిలోని ముగ్గురు ఎమ్మెల్యేలు కమిషనర్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలకు ఫిర్యాదు చేశారు. కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులతో పాటు పెద్ద ఎత్తున అవినీతి కూడా పెరిగిందనే విమర్శలు వచ్చాయి. పరోక్షంగా అవినీతి అంశాలు కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చి పెట్టాయి. ఒక దశలో కమిషనర్ తీరుపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా సంజనా సిన్హా పల్నాడు జెసి సోమవారమే బాధ్యతలు చేపట్టారు. జిల్లా ప్రగతికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని, సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తామని చెప్పారు. అన్ని నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారం తీసుకుని జిల్లా అభివృద్ధికి ముందుకెళ్తామని చెప్పారు.

## భోగి వేడుకల్లో హైలెట్‌గా నిలిచిన భారీ భోగి దండ



దాదాపు 20 వేల పిడకలతో 1000 అడుగుల భారీ భోగి దండను తయారు చేశారు గ్రామస్థులు. ఆ ఊళ్లోని విశ్వనాథ రాజు కుటుంబం.. స్థానికులతో కలిసి ఆవు పేడతో 20 రోజుల పాటు శ్రమించి ఈ హారాన్ని తయారు చేసింది. తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసేందుకు గత ఆరేళ్లుగా భారీ భోగి దండలను గ్రామస్థులు తయారు చేస్తున్నారు. ఆరేళ్ల క్రితం 400 అడుగులతో మొదలైన భోగి దండ తయారీ నేడు 1000 అడుగులకు చేరిందని ఆ ఊరి ప్రజలు వివరించారు. సుమారు అర కిలోమీటర్ మేర ఉన్న ఈ భారీ భోగి మాలను గ్రామస్థులతో కలిసి విశ్వనాథరాజు కుటుంబ సభ్యులు భోగి మంటలో వేశారు. ఈ మాలను మంటలో వేసేందుకు తరలివచ్చిన వారితో ఈ ఊళ్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రస్తుతం.. ఈ భారీ భోగి దండ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.14 వేల పిడకలతో.మరోవైపు.. కాకినాడ జిల్లా పిఠాపురం జై గణేశ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో 14 వేల ఆవు పిడకలతో భోగిమంట వేశారు. ఆలయం నుంచి మేళ తాళాలు, తప్పెడు గూళ్లు,గంగిరెద్దులు, హరిదాసుల సంకీర్తనలతో కోటగుమ్మం సెంటర్ వద్ద భోగి మంట వేశారు. ఆలయ అర్చకులు మైలవరపు రామకృష్ణ భోగి మంట వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

## రాజధాని ప్రాంత అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

రాజధాని ప్రాంత అభివృద్ధి పనులు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రాజధాని ప్రాంత అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజధాని ప్రాంత అభివృద్ధి పనులకు అవసరమగు గ్రావెల్, కంకర, రహదారి మెటీరియల్ తదితర అంశాలలో ఎటువంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల మంజూరును నిర్దిష్ట



సమయంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనులు జాప్యం జరగరాదని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి. నజీనా బేగం, గనుల శాఖ ఉప సంచాలకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం

ఇండియన్ లెజెండ్ న్యూస్ ప్రతినిది:-ప్రజా గ్రీవెన్స్‌లో అర్జీల స్వీకరణ ఇళ్ల పట్టాల బాధితులకు న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం "ప్రజా గ్రీవెన్స్ నిర్వహించి, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించవలసినదిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో ప్రజా గ్రీవెన్స్ నిర్వహించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ ప్రజా గ్రీవెన్స్‌కు అనేకమంది తమ సమస్యలతో వచ్చారని, ప్రతి ఒక్కరి సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కార దిశగా పనిచేస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలలో ప్రధానంగా గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల విషయంలో మోసం చేయడం వల్ల ఏర్పడిన సమస్యలే ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఇళ్ల పట్టాలు ఇచ్చినా భూమి ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి, టిడ్కో ఇల్లు రాకపోవడం, ద్దె ఇళ్లలో ఉండి అద్దెలు చెల్లించలేక తీవ్ర



ఇబ్బందులు పడుతున్నామని బాధితులు తమ గోడును వినిపించారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వైసిపి నేతలు హడావిడిగా పట్టాలు ఇచ్చి, వాస్తవంగా ఇళ్లను చూపించకపోవడం వల్ల ప్రజలు నష్టపోయారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. ఈ అంశంపై ఇప్పటికే ప్రభుత్వం గానీ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కసరత్తు చేస్తున్నారని, రానున్న రోజుల్లో బాధితులందరికీ తగిన పరిష్కారం అందించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. టిడ్కో ఇళ్ల విషయంలో అర్హులైనప్పటికీ సిబిల్ స్కోర్ లేదన్న కారణంతో తొలగించబడిన వారిని, అలాగే అనర్హులుగా తొలగించిన వారిని మళ్లీ జాబితా తయారు చేసి అర్హులైన వారికి ఇళ్లను మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గృహ నిర్మాణ సంస్థ సెటిల్మెంట్ లేదా వన్ టైం పేమెంట్ విధానంలో సమస్యలు పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని, అందువల్ల ఇళ్ల సమస్య అత్యంత త్వరితగతిన పరిష్కారం అవుతుందన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేగంగా అభివృద్ధి జరుగుతుందని, సంక్షేమాన్ని కూడా సమానంగా అమలు చేస్తోందని అన్నారు. ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేస్తూ, మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వమే రావాలి, చంద్రబాబు నాయుడు గారే ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ప్రజల్లో పెరుగుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రజా గ్రీవెన్స్ ద్వారా వచ్చే ప్రతి సమస్యపై నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# సరస్ మేళాకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి

## ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

బీసీ భవన్, పీకల వాగు ప్రక్షళన, వీధి కుక్కల సమస్యలపై వినతి. గుంటూరు ఆదర్శనగర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి సరస్ మేళా కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే గళ్ళా మాధవి పలు ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న బీసీ భవన్ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని, నగర ప్రజలకు ఇబ్బందిగా మారిన పీకల వాగును ప్రక్షళన చేసి శాశ్వత పరిష్కారం అందించాలని, అలాగే వీధి కుక్కల సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు.ఎమ్మెల్యే గళ్ళా మాధవి వినతికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఈ అంశాలపై వెంటనే చర్యలు చేపట్టాలని గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి తమిమా అన్సారీయా గారిని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షమమే లక్ష్యంగా తమ కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.



# టిడిపి ఎంపీకి కేంద్ర మంత్రి పదవి

కేంద్ర మంత్రివర్గ విస్తరణ పై ఊహాగానాలు వస్తున్నాయి. త్వరలో ప్రధాని నరేంద్ర మోడీ( ౖాతీఱఎవ వీఱఅఱర్వతీ చీఱతీవఅసతీఱ వీశీసఱ) క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ జరుపుతారని ప్రచారం నడుస్తోంది. వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిజెపి నేతలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. మిత్రపక్షాలకు సైతం పెద్ద ఎత్తున అవకాశం కల్పిస్తారని కూడా పొలిటికల్ సర్కిల్లో టాక్ నడుస్తోంది. అందులో భాగంగా ఏపీలో తెలుగుదేశం పార్టీకి మరో మంత్రి పదవి ఖాయమని సమాచారం. ఇప్పటికే ఆ పార్టీకి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు ఏపీ నుంచి. ఏపీ నుంచి బిజెపికి ఒక మంత్రి పదవి ఉంది. అయితే జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉ ండగా.. ఒక మంత్రి పదవి కూడా కేటాయించలేదు. అయితే ఇప్పుడు జనసేనకు కాకుండా టిడిపికి మరో పదవి ఇస్తారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా ఓ సీనియర్ నాయకుడికి ఆ బాధ్యతలు ఇవ్వనున్నట్లు సమాచారం. ముగ్గురుకు మంత్రి పదవులు.. ఏపీ నుంచి ఎన్డీఏ తరపున 21 మంది ఎంపీలు గెలిచారు. అందులో 16 మంది తెలుగుదేశం పార్టీ నుంచి.. బిజెపి నుంచి ముగ్గురూ జనసేన నుంచి ఇద్దరు గెలిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు ఎంపీలకు మాత్రమే పరిమితం అయింది. టిడిపి నుంచి శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రి పదవి దక్కింది. కీలకమైన పౌర విమానయాన చూస్తున్నారు ఆయన. గుంటూరు



పార్లమెంట్ స్థానం నుంచి గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ సైతం కేంద్రమంత్రి అయ్యారు. తొలిసారిగా గుంటూరు నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. అయినా సరే ప్రధాని మోదీ తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు. మరోవైపు నరసాపురం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ. ఆయనకు అనూహ్యంగా కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. వాస్తవానికి బిజెపి తరపున రాజమండ్రి నుంచి గెలిచిన పురందేశ్వరికి కానీ.. అనకాపల్లి నుంచి గెలిచిన సీఎం రమేష్ కు కానీ క్యాబినెట్ పదవి దక్కుతుందని అంతా భావించారు. కానీ అనూహ్యంగా భూపతి రాజు శ్రీనివాస్ వర్మ దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు బిజెపికి ఏపీ నుంచి మరో మంత్రి పదవి వస్తుందంటే కచ్చితంగా పురందేశ్వరి, సీఎం రమేష్ మధ్య గట్టి పోటీ ఉంటుంది.

# చెత్త సేకరణలో నిర్లక్ష్యంపై సీరియస్

ఒంగోలు:- గ్రామ పంచాయతీల్లో ఇంటింటి చెత్త సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 35మంది పంచాయతీ కార్యదర్శులకు డీపీవో మంగళవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇంటింటి చెత్త సేకరణపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా ప్రతిరోజూ సమాచారం సేకరించడంతోపాటు దానిని జిల్లా అధికారులకు పంపుతోంది. అయితే జిల్లాలో ఆశించిన స్థాయిలో చేపట్టకపోవడంతో కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు పదిశాతం కంటే తక్కువ ప్రగతి ఉన్న పంచాయతీ కార్యదర్శులకు డీపీవో వెంకటేశ్వరరావు ఈ నోటీసులు జారీచేశారు. పర్యవేక్షించాల్సిన డిప్యూ టీ ఎంపీడీవోలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో 10మందికి కూడా షోకాజ్

నోటీసులు ఇచ్చారు. మూడు రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. మరోవైపు ఈనెల 17వతేదీ నాటికి ఇంటింటి చెత్త సేకరణలో పురోగతి సాధిం చకపోతే తదుపరి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని డీపీవో హెచ్చరించారు.



# మార్కెట్లలో విరిసిన సంక్రాంతులు



మదనపల్లె :- జిల్లా కేంద్రంలో సంక్రాంతి సందడి నెలకొంది. ముఖ్యంగా మార్కెట్లలో పండుగ సామగ్రి కొనుగోళ్ల హడావిడి ప్రస్ఫుటమవుతోంది. చాలామంది ఇప్పటికే దుస్తులను కొనుగోలు చేశారు. పశువుల పండుగ కూడా కావడంతో కొందరు వ్యాపారులు వాటి అలంకరణ వస్తువులను విక్రయిస్తున్నారు. పిల్లల పతంగుల కోసం ప్రత్యేంగా దుకాణాలు వెలిశాయి. పండగ అవసరాల నేపథ్యంలో అభిరుచులకు అనుగుణంగా వస్తువులన్నీ వ్యాపారులు విక్రయిస్తున్నారు. దీంతో వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్లు రద్దీగా కనిపించాయి. బెంగళూరు బస్టాండు, ఆర్‌ఆర్‌వీధి, నెహ్రూబజార్, చిత్తూరు బస్టాండు, తదితర ఏరియాల్లో పండుగ సామగ్రి దుకాణాల్లో సందడి కనిపించింది. పశువుల మూకతాడు నుంచి పైన వేసే పైజామ వరకూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పూజా సామగ్రిని ఎక్కువ మంది కొనుగోలు చేస్తున్నారు. పశువుల అలంకరణ వస్తువుల ధరలు ఎక్కువగా ఉన్నాయని కొనుగోలుదారులు చెబుతుండగా వీటిలో కొన్నింటిపై జీఎస్టీ లేకపోవడం వల్ల ?ధరలు తగ్గాయని వ్యాపారులు చెబుతున్నారు. కాగా ఏటికేడు పశువులు తగ్గిపోవడంతో అలంకరణ వస్తువులు పెద్దగా అమ్ముడుపోలేదు. మార్కెట్ తీరు పరిశీలిస్తే ఉత్సాహంగా పండుగ వాతావరణం వెల్లివిరిసింది.

# సంక్రాంతికి అదిరిపోయే ఆఫర్, రూ 5 వేలకే హెలికాప్టర్ రైడ్ – ఇక చుట్టేయండి..!!

సంక్రాంతి వేళ సంప్రదాయ ఆటలు... పిండి వంటలు కామన్. ఈ సారి కోనసీమలో ప్రత్యేకంగా హెలికాప్టర్ రైడ్ అందుబాటులోకి తీసుకొచ్చారు. హైద్రాబాద్‌కు చెందిన విహాగ్ సంస్థ పండగ 3 రోజులూ ఈ అవకాశం కల్పిస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం సీతారాంపురం లోని స్వర్ణాంధ్ర కాలేజీలో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. రైడ్‌లో.. అంతర్వేదిఆలయం, సాగర తీరం, లైట్ హౌస్, అన్న చెల్లెళ్ల గట్టు, కోనసీమ జిల్లాలోని కొబ్బరి చెట్ల అందాలను వీక్షించొచ్చు. టికెట్ ధర రూ.5వేలు కాగా, 25 కి.మీ.మేర 25 నిమిషాల పాటు గగనంలో విహరించొచ్చేలా ప్లాన్ చేసారు. సంక్రాంతికి నర్సాపురం కు వచ్చే వారికి ఈ అవకాశం ప్రత్యేకంగా కల్పిస్తున్నారు. కాగా, ఇక ఇప్పటికే గోదావరి జిల్లాల్లో కోడి పందాల కోసం బరులు సిద్ధమయ్యాయి. భీమవరం, నర్సాపురం ప్రాంతాలువాహనాలతో రోడ్లు రద్దీగా మారుతున్నాయి. ప్రధానంగా భీమ వరం పట్టణంలో ఎటు చూసినా వాహనాల రద్దీ కనిపిస్తోంది. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వంటి ప్రాంతాల నుంచి కేవలం పండగ కోసం వస్తున్న వాహనాలతో పట్టణం కిక్కిరిసింది. ఇవికాకుండా పండుగ నేపథ్యంలో చుట్టు ప్రాంతాల నుంచి షాపింగ్‌లకు వచ్చేవారి వాహనాలు అదనం. కోడిపందాలు, సంక్రాంతి సంబరాలకు ఏటా ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది వస్తుంటారు. ఈ ఏడాదికూడా ముందుగానే హోటళ్లు బుక్ చేసుకున్నవారు వాహనాలతో తరలి వస్తుండడంతో పట్టణమంతా సందడి నెలకొంది. ఇక.. జాతీయస్థాయి డ్రాగన్



పడవ పోటీలు సోమవారం ఉత్సాహభరితంగా సాగాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం-తాడిపూడి వంతెన నుంచి ఉచ్చిలి వరకూ సెంట్రల్ డెల్టా ప్రధాన కాలువలో కిలోమీటరు పరిధిలో ఈ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి మొత్తం 22 టీమ్‌లు పాల్గొన్నాయి. ఇందులో ప్రథమ విజేతకు రూ.2లక్షలు, ద్వితీయ విజేతకు రూ.లక్ష, తృతీయ రూ.50వేల నగదుతోపాటు, ట్రోఫీలతో సత్కరించను న్నారు. పోటీలను తిలకించేందుకు వేలాదిమంది తరలివచ్చారు.

# ఏపీలో ఏఐ పోస్టులతో సంక్రాంతి రాజకీయ యుద్ధం



ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పండుగకు ముందు రాజకీయ వాతావరణం వేడెక్కింది. సంక్రాంతి పండుగను తమ వారితో జరుపుకోవాలని ఎక్కడెక్కడో ఉద్యోగాలు, వ్యాపారాలు చేసేవారు సొంత ఊర్లకు చేరుకుంటుంటే అధికార కూటమి టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల మధ్య విమర్శలు-ప్రతివిమర్శలతో రాజకీయ రంగం హీటెక్కుతోంది.. పండుగ సందర్భంగా ప్రజలు తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న సమయంలో, రాష్ట్ర రాజకీయాల్లో మాటల యుద్ధం ఉధృతంగా సాగుతోంది.ఏఐ ఆధారంగా ఫేక్ పోస్టులు, వీడియోలు ఇక సోషల్ మీడియాలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఆధారంగా ఫేక్ వీడియోలను, పోస్ట్ లను చిత్రిస్తూ ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పిస్తున్నారు. ఏపీ కూటమి పాలనలో పబ్లిసిటీ ఫుల్.. ఆచరణ నిల్ అంటూ ఏపీకి కారులో ప్రయాణం చేస్తున్న ఒక జంట మాట్లాడుకుంటున్నారు అని ఏఐ వీడియో వైసీపీ సోషల్ మీడియాలో వైరల్ చేస్తుంటే, కౌంటర్ గా టీడీపీ కూడా ఏఐ పోస్టులు పెడుతోంది.సంక్రాంతి సమయంలో సోషల్ మీడియా వార్ సంక్రాంతికి సొంతూరికి వెళ్ళే కుటుంబాలు ఏపీ ఎంత అభివృద్ధి చెందింది, కూటమి పాలనలో ఏపీ ప్రగతిపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న వీడియోలను, ఏఐ జనరేటెడ్ పోస్టులను పెట్టి వైసీపీని టార్గెట్ చేస్తుంది. అంతేకాదు టీడీపీ నేతలు గత వైఎస్సార్‌సీపీ పాలనను లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఏపీలో వైసీపీ హయాలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజా సమస్యలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శిస్తున్నారు. సంక్రాంతి పండుగ పేరుతోనూ రాజకీయ లబ్ధికి పార్టీల యత్నం ముఖ్యంగా అప్పుడు వైసీపీ హయాంలో రహదారులు, సాగునీరు, సంక్షేమ పథకాల అమలులో లోపాలపై టీడీపీ నేతలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.ఇదే సమయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు టీడీపీ కూటమి పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, పాలనలో అయోమయం నెలకొందని ఆరోపిస్తున్నారు. సంక్రాంతి పండుగ పేరుతో రాజకీయ లబ్ధి పొందేందుకు టీడీపీ ప్రయత్నిస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

# హైదరాబాద్-విశాఖ మధ్య తగ్గనున్న దూరం.. ఐదు గంటల ఆదా!

సాధారణంగా ప్రయాణ సమయం బట్టి టిక్కెట్ ధరలు ఉంటాయి. ఎన్ని కిలోమీటర్లు తగ్గితే అంతగా టిక్కెట్ ధరలు తగ్గుతాయి. ఇప్పుడు కొత్త జాతీయ రహదారి రావడం ద్వారా ఏకంగా ఐదు గంటల సమయం ఆదా అవుతుంది. ఇది చిన్న విషయం కాదు. బస్సు టికెట్ల ధరలు కూడా తగ్గుతాయి. పెట్రోల్ తో పాటు డీజిల్ కూడా చాలా వరకు ఆదా అవుతుంది. ముఖ్యంగా పశ్చిమగోదావరి జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవేపై వాహన రాకపోకలు త్వరలో ప్రారంభం కానున్నాయి. వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు నిర్మిస్తున్న ఈ రహదారి.. ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు విస్తరించి ఉంది. కోర్టు వివాదాలు పరిష్కారం కావడంతో పనులు వేగవంతంగా జరగనున్నాయి.చాలా అనుకూలం..ఈ రహదారి నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ -- విశాఖ మధ్య ప్రయాణ దూరం గణనీయంగా తగ్గుతుంది. హైదరాబాదు నుంచి విశాఖ వెళ్లే వారికి ఈ హైవే చాలా అనుకూలంగా ఉంటుంది. విజయవాడ నగరం వెళ్లాల్సిన పనిలేదు. నేరుగా విశాఖకు చేరుకోవచ్చు. ఈ రోడ్డు పొడవు 162.10 కిలోమీటర్లు. పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో 56.8 కిలోమీటర్ల రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. చింతలపూడి మండలం రేచర్ల సమీపంలో ఈ రహదారి ఏలూరు జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఆ జిల్లాలో 40 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. సుమారు రూ.4609 కోట్ల రూపాయలతో చేపడుతున్న ఈ రోడ్డు నిర్మాణం తుది దశకు చేరుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే దాదాపు 125 కిలోమీటర్ల దూరం హైదరాబాద్, విశాఖ నగరాల మధ్య తగ్గనుంది.

# పిఠాపురం ప్రజల మధ్య శ్రీ పవన్ కళ్యాణ్ గారు

సంక్రాంతి సంబరాల ప్రారంభోత్సవం అనంతరం పట్టణంలో క్షేత్ర స్థాయి పర్యటన –పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రివర్యులు



–ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ ముందుకు సాగిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన నియోజకవర్గం ప్రజలని కలుసుకునేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం పట్టణంలో క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలను ప్రారంభించిన అనంతరం పట్టణంలో కాలినడకన ప్రజల వద్దకు వెళ్లి, వారితో



ముచ్చటిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పిఠాపురం ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**–విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి** ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. కళాశాల మైదానం నుంచి శ్రీ పవన్ కళ్యాణ్ గారు వెలుపలికి రాగానే పలువురు ప్రజలు అర్జీలు ఇచ్చేందుకు నిల్చుని ఉన్నారు. వారి సమస్యలు తెలుసుకునేందుకు వాహన శ్రేణి నుంచి దిగిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు అక్కడి నుంచి శ్రీ కుక్కుటేశ్వరస్వామి వారి ఆలయం వరకు ప్రజల్ని పలుకరిస్తూ కాలినడకన ముందుకు సాగారు. శ్రీమతి పెద్దింటి అనంత పద్మావతి అనే మహిళ తమకు ఇంటి స్థలం కావాలని కోరారు. మరో మహిళ తమ ఇళ్ల వద్ద విద్యుత్ తీగలు సాగిపోయి కిందికి వచ్చేసి ప్రమాదకరంగా ఉన్నాయని, సాగిపోయిన విద్యుత్ తీగలు తగిలి అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయన్న విషయాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను తక్షణం పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి వర్యులు అధికారులను ఆదేశించారు

**పిఠాపురం పోలీస్ స్టేషన్ పరిశీలన**

అనంతరం పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ ను శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరిశీలించారు. స్టేషన్లో ఉన్న గదులను చూసి పిఠాపురంలో శాంతి భద్రతల తీరుపై ఆరా తీశారు. స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ఫోటోలు దిగారు. స్టేషన్ నుంచి బయటకు వచ్చి కుక్కుటేశ్వరస్వామి ఆలయ సమీపంలో యానాదుల కాలనీవాసులను పలుకరించారు. శ్రీ దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి యానాదుల కాలనీలో పక్కా ఇళ్లు నిర్మించాలని, డ్రయినేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి చెప్పుకున్నారు. శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయం వెలుపల ఉన్న దుకాణదారులను పలకరించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. చివరిగా ఆలయ అర్చకులతో మాట్లాడి వారితో ఫొటోలు దిగారు.

పిఠాపురంలో అభివృద్ధి పండుగా రూ.211 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు పిఠాపురం నియోజకవర్గానికి సంక్రాంతితోపాటు అభివృద్ధి పండుగను తీసుకువచ్చారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. పీఠికాపుర సంక్రాంతి మహోత్సవంలో పాల్గొన్న ఆయన రూ. 211 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పిఠాపురం మండల పరిధిలో రూ.9.60 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ , కోనపాపపేటలో నిర్మించనున్న మల్టీపర్పస్ ఫిషరీస్ సెంటర్, ఉపాధి హామీ పథకం, ఆర్ అండ్ బి నిధులు, సాస్కీ నిధులతో నిర్మించనున్న రోడ్లు, గోకులాలు, వివిధ అభివృద్ధి పనులు ఉన్నాయి.

# ఏపీలో బయటపడ్డ అరుదైన ఖనిజం..

రాయలసీమను రతనాలసీమ గా పేర్కొంటారు. ఖనిజ సంపదకు పెట్టింది పేరు కూడా. అందుకే ఖనిజాల కాణాచి అంటారు. చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో ఖనిజ నిక్షేపాలు అధికం. రాయలసీమలో దొరికే ఖనిజ నిక్షేపాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయని.. ఇది అత్యంత విలువ చేసే గని అని అమెరికా పరిశోధనల్లో తేలినట్లు ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా తిరుపతి జిల్లాలోని మంగంపేట బెరైటీస్ గనుల్లో అరుదైన ఫుల్లరిన్ ఖనిజా నిక్షేపాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలినట్లు సమాచారం.



నానో టెక్నాలజీకి కీలకమైన పుల్లరిన్ వెలికి తీస్తే దేశ భవిష్యత్తే మారిపోతుంది. ప్రస్తుతం దీనిపైనే పెద్ద చర్చ నడుస్తోంది. 18 సంవత్సరాల కిందట..సుమారు 18 సంవత్సరాల కిందట మంగంపేట గనుల్లో భారీగా పుల్లరిన్ నిక్షేపాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. అప్పటినుంచి లోతైన అధ్యయనం కొనసాగుతోంది. పుల్లరిన్ అనేది కార్బన్ మిళితమైన ఓ పదార్థం. గోళ, స్థూపాకార ఆకృతుల్లో ఉండే ఖనిజం. అయితే ఇది ఉక్కు కంటే దృఢత్వంలో 2005 రెట్లు ఎక్కువ. పది రెట్లు తేలికైంది కూడా. అందుకే అమెరికా లోతైన పరిశోధనలు చేపట్టింది. మిగతా దేశాలు సైతం ఇప్పుడు అదే పనిలో ఉన్నాయి. మంగంపేట బెరైటీస్ గని పరిసరాల్లో మొత్తం 156 ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నమూనాలు సేకరించి పరీక్షించారు.

# నిర్వాసితులకు న్యాయ పరిహారం

సీలేరు:-జిల్లా ఇన్‌ఛార్జి శ్రీపూజ నిర్వాసిత ప్రజలతో భేటి పంప్డు ఆర్‌ఆర్ ప్యాకేజీ ప్రకారమే ఇన్‌చార్జి జాయింట్ శ్రీపూజ వెల్లడించారు. నిర్వాసిత గ్రామాలైన శాండికోరి, బూసికొండ, పర్యటించారు. ఆయా



జాయింట్ కలెక్టర్ తిరుమణి గ్రామాల్లో విస్తృత పర్యటన : స్టోరేజ్ ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తామని జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఒ తిరుమణి గురువారం పంపు స్టోరేజ్ ప్రాజెక్టు దుంప్పులవాడ పంచాయతీ సీలేరు పంచాయతీ పార్వతినగర్‌లో గ్రామాల నిర్వాసితులతో ఎపి జెన్కో అధికారులు, జికె వీధి తహశీల్దార్ అన్నాజీరావుతో పలు అంశాలపై చర్చించారు. ముందుగా శాండికోరి గ్రామానికి చేరుకొని నిర్వాసితులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణం వలన భూమి కోల్పోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రటు నిర్ణయించి నష్టపరిహారాన్ని అర్హులు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ఇల్లు కోల్పోయిన వారికి ఐదు సెంట్లు స్థలంలో ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఇంటికొక ఉద్యోగం కల్పిస్తామన్నారు. ఒక కుటుంబంలో ఎంతమంది ఉన్నా, ఒక్క ఇంటికి మాత్రమే నష్టపరిహారం అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని, తాగునీరు అంగన్వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. దీనిపై జాయింట్ కలెక్టర్ శ్రీపూజ స్పందిస్తూ, ఎపి జెన్‌కో సిఎస్ఆర్ నిధులతో ఆర్‌వో ప్లాంట్, సిమెంట్‌రోడ్డు, విదుఉయత్ సౌకర్యం కల్పిస్తామని హామీనిచ్చారు. నిర్వాసితుల వద్ద భూమి పట్టాలు లేకపోయినా తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న రికార్డులు ప్రకారం అర్హులైన వారందరికీ నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. అనంతరం బూసికొండ గ్రామస్తులతో సమావేశమై పంపు స్టోరేజ్ ప్రాజెక్టు భూములు కింద నుంచి పైపులైను వెళుతుందని, ఈ గ్రామస్తులకు మెగా కంపెనీలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఎపి జెన్‌కో ప్లాంట్‌లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానంలో స్థానికులలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. యువతకు ఎలక్ట్రిషన్ మెకానికల్ తదితర విభాగాల్లో నైపుణ్య శిక్షణ ఇచ్చేలా ఎపి జెన్‌కో ఆధ్వర్యంలో తగు చర్యలు చేపడతామన్నారు తర్వాత నైపుణ్యత ఆదారంలో స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్‌స్కిల్డ్ కేటగిరీల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. బూసికొండలో పంటపొలాలకు సాగునీటి సౌకర్యం కల్పనకు ఎపి జెన్‌కో సిఎస్ఆర్ నిధులతో బోర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం పార్వతి నగర్‌లో నిర్వాసితులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణం వలన నష్టపోతున్న నిర్వాసితులకు ఐదు సెంట్లు జాగాలో ఇల్లు నిర్మించి ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేస్తామన్నారు.. పంపు స్టోరేజ్ ప్రాజెక్టుపై ఎవరూ అపోహలు చెందొద్దన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ అన్నాజీరావు, ఎపి జెన్‌కో చీఫ్ ఇంజనీర్ రాజారావు, పంపు స్టోరేజ్ ప్రాజెక్టు ఎస్ఇ సివిల్ హనుమ. సీలేరు కాంప్లెక్స్ ఎస్ఇ సివిల్ జాకీర్ హుస్సేన్, ఇఇ బాలకృష్ణ, ఎడిఇ అప్పలనాయుడు ఎఇఇ సిహెచ్ సురేష్ మెగా కంపెనీ ప్రాజెక్టు ఇన్చార్జి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రవిబాబు, ఎంపిటిసి పిల్లా సాంబమూర్తి స్థానిక సర్పంచ్ పాంగి దుర్గో దుప్పులవాడ సర్పంచ్ కేలేబు కుమారి, కూటమి నేతలు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, ప్రాజెక్టు నిర్వాసితుల సమన్వయకర్త బిఎం.రావు అఖిలపక్ష నాయకులు ఎన్ బాల, కె.శ్రీను, బి.కృష్ణ, చిటికెల రాము గోవిందు పాల్గొన్నారు. ముందుగా జాయింట్ కలెక్టర్ శ్రీ పూజకు పంపు స్టోరేజీ ప్రాజెక్టు శాండికోరి నిర్వాసిత గిరిజన మహిళలు బిఎం రావు, శిరీష, సంగీత పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా సీలేరుకు చెందిన అఖిల పక్ష నేతలు తమ సమస్యలపై విన్నవించారు.

# నేటి నుండి అఖిల భారత డ్వాక్రా బజారు

దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన స్వయం సహాయ సంఘాలు తయారు చేసిన వస్తువులతో అఖిల భారత డ్వాక్రా బజార్ సరస్ పేరుతో గుంటూరులో నేటి ప్రారంభం కానుంది. నర్సరావుపేట రోడ్డులోని రెడ్డి కాలేజి వద్ద సుమారు 12 ఎకరాల్లో 300 స్టాల్స్ ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన ఈనెల 18 వరకూ కొనసాగుతుంది. వస్తువుల విక్రయాలతోపాటు, ప్రతిరోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆహార పదార్థాల





స్టాల్స్ అందుబాటులో ఉన్నాయి. పిల్లలు ఆడుకునే విధంగా తగిన ఏర్పాట్లు చేశారు. కొన్ని రోజులుగా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. గురువారం సాయంత్రం 3.30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తారు. వివిధ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన చెక్క, మెటల్, పేపర్, మట్టితో చేసిన హ్యాండీక్రాఫ్ట్, అలంకరణ ఉత్పత్తులు, చేనేత, ప్రింటింగ్ చీరలు, ఇతర వస్త్రాలు, సహజమైన ఆహార ఉత్పత్తులు, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రసిద్ధ చెందిన ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి బొమ్మలు, పశ్చిమ గోదావరి లేస్, సత్యసాయి జిల్లా తోలుబొమ్మలు, డెకరేషన్ ల్యాంప్స్, అన్నమయ్య జిల్లా టెర్రకోట మట్టి పాత్రలు, కృష్ణాజిల్లా కలంకారి బ్లాక్ ప్రింటింగ్ వస్త్రాలు, నెల్లూరు జిల్లా చెక్క వస్తువుల తయారీ ప్రత్యక్ష ప్రదర్శన స్టాల్స్ ఉన్నాయి. వీటితోపాటు దేశంలోని తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీర్, హర్యానా, ఉత్తరాఖండ్, చత్తీఘడ్ కర్ణాటక, కేరళ, గోవా, అస్సాం, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, లద్దాక్ తదితర రాష్ట్రాలకు చెందిన స్వయం సహాయక సంఘాల తయారుచేసిన ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రదర్శనలో అన్నమయ్య జిల్లా పుంగనూరు నుంచి టెర్రకోట మట్టితో తయారుచేసిన వంట పాత్రలు, వాటర్ బాటిల్స్, దేవుని ప్రతిమలు అలంకార వస్తువులు ఉన్నాయి. పార్వతీపురం మన్యం జిల్లా జీఎల్ పురం మండలం, పాచిపెంట మండలం నుంచి మిల్లెట్స్‌తో తయారుచేసిన బిస్కెట్లు, పిండి పదార్థాలు స్టాల్ నెంబర్ 33లో ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లా వి.మాడుగుల నుండి ప్రసిద్ధి చెందిన మాడుగుల హల్వా సందర్శకుల నోరూరిస్తోంది.

# సాగు నీటిపై ఆంక్షలు!

నాగార్జున సాగర్ ఆయకట్టులో ఖరీఫ్, రబీ సాగుదారులకు అప్పుడే నీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. సాగర్ ఆయకట్టులోని పైర్లకు ఆంక్షల పద్ధతిలో నీటి సరఫరాకు నిర్ణయించినట్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.వెంకటరత్నం వెల్లడించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది సాగర్ జలాశయం నుంచి దాదాపు 100 రోజుల పాటు దిగువకు నీరు వృథగా పోయింది. ఎక్కువ రోజులు సాగర్ జలాశయం నిండుకుండను తలపించినా ఈ ఏడాది పూర్తి స్థాయిలో నీటి వినియోగానికి అవకాశాలు తగ్గాయి. 2025-26 సంవత్సర కాలానికి సంబంధించి సాగులో ఉన్న పైర్లకు నీటిని తొమ్మిది రోజులు పూర్తి స్థాయిలో, ఆరు రోజులు పాక్షికంగా నీటి సరఫరా చేయాలని నిర్ణయించారు. మాచర్ల, సత్తెనపల్లి, లింగంగుంట్ల, వినుకొండ డివిజన్లలో గణనీయమైన స్థాయిలో పైర్లు ఉన్నాయని ఈ పంటను రక్షించేందుకు వచ్చే వేసవిలో తాగునీటి సరఫరాకు నీరు అవసరం ఉన్నందున క్రమబద్ధీకరణ పద్ధతలు అవలంబిస్తున్నట్టు పి.వెంకటరత్నం

చెప్పారు. నీటి వృథను అరికట్టేందుకు నాగార్జున సాగర్ కాల్వలకు ఆన్-ఆఫ్ పద్ధతిలో తొమ్మిది రోజులు పూర్తి స్థాయి నీటి విడుదల, ఆరురోజులు పాక్షిక నీటి సరఫరా విధానం అమలు చేసి నీటిని పొదుపుగా వినియోగించుకునేలా కృషి చేయాలని గతనెల 23న జరిగిన జిల్లా నీటిపారుదల సలహా కమిటీ సమావేశం తీర్మానించినట్లు ఆయన వెల్లడించారు. పల్నాడు జిల్లా పరిధిలో రబీలో 55 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా ఉండగా ఇప్పటి వరకు 5500 ఎకరాల్లో వరి వేశారు. 27 వేల ఎకరాల్లో మొక్కజొన్న చేస్తారని అంచనా ఉండగా ఇప్పటి వరకు 65 వేల ఎకరాల్లో సాగు చేశారు. 7500 ఎకరాల్లో మొక్కజొన్న వేస్తారని అంచనా ఉండగా కేవలం 1500 ఎకరాల్లో వేశారు. మిల్లెట్లు, ముతకధాన్యాలు 26 వేల ఎకరాలకు గాను ఈ ఏడాది 66 వేల ఎకరాల్లో సాగు చేశారు. శనగ 28 వేల ఎకరాలకు గాను 17,500 ఎకరాలు, మినుము 5 వేలకు వెయ్యి ఎకరాల్లో సాగైంది. గతేడాది 11 వేల ఎకరాల్లో పొగాకు సాగు చేయగా ఈ ఏడాది కేవలం 1700 ఎకరాల్లోనే సాగైంది. ఖరీఫ్‌లో సాగు చేసిన మిర్చి, పత్తి, ఇతర పంటలు ఇంకా కొనసాగుతున్నాయి. 1.25 లక్షల ఎకరాల్లో మిర్చి సాగవగా పూత దశలో ఉంది.మిర్చికి ఇంకా రెండు తడులు నీటి వినియోగం అవసరం ఉంది. నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని గుంటూరు జిల్లాలోని తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో దాదాపు 10 వేల ఎకరాల్లో మిర్చి, 25 వేల ఎకరాల్లో పత్తి పంట కొనసాగుతోంది. మరోవైపు డెల్టా ప్రాంతంలో



రబీలో మొక్కజొన్న, జొన్న, శనగ, ఇతర పంటలను కూడా రెండో పంటగా సాగు చేశారు. దాదాపు 1.65 లక్షల ఎకరాల్లో రబీ పంటలు వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1.10 లక్షల ఎకరాల్లో రబీ సాగైంది. పులిచింతల నుంచి డెల్టాకు నీటి వినియోగం జరుగుతోంది. ఈ నేపథ్యంలో నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో నీటి వినియోగంపై ఆంక్షలు అమలులోకి తెచ్చారు. నాగార్జున సాగర్ జలాశయం గరిష్ఠ నీటి నిల్వ 312 టిఎంసిలు కాగా మంగళవారం సాయంత్రం 230.99 టిఎంసిల నీటి నిల్వ ఉంది. సాగర్ నుంచి దిగువకు 45 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పులిచింతలలో 45.77 టిఎంసిలకు గాను 40.11 టిఎంసిలు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. పులిచింతల నుంచి కేవలం 3900 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజికి 5907 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా అదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై క్యాంప్ ఆఫీసు పెట్టాను

పర్చూరు (బాపట్ల):-మండలంలోని శ్యామలావారిపాలెం, పోలూరు, పెద జాగార్లమూడి, తనుబొద్దివారిపాలెం, మున్నంగివారిపాలెం, గన్నవరం, పూనూరు గ్రామాలలో సోమవారం పర్చూరు నియోజకవర్గ వై. యస్. ఆర్. పార్టీ ఇంచార్జి గాదె మధుసూధన రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో యద్దనపూడి వై. సి. పి మండల కన్వీనర్ రావూరి వేణుబాబు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ల సమావేశలు జరిగాయి. శ్యామలవారిపాలెం గ్రామం నందు ఏర్పాటు చేసిన గ్రామ కమిటీలకు సంబంధించిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి, పర్చూరు



నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ నిజమైన కార్యకర్తలకు అండగా ఉంటానని అని చెప్పారు. తాను ఎప్పుడు క్యాంపు ఆఫీసు పెట్టానని, ఏ విషయమైనా గ్రామములో పార్టీ నాయకులు కార్యకర్తలుతో మాట్లాడి వారి నిర్ణయాలు గౌరవించి పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు. పార్టీ కార్యకర్తలు ఏ కష్టం వచ్చినా

అర్థ రాత్రి అయినా వస్తానని తాను రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గంగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు అనిల్ గ్రామ రైతు విభాగం అధ్యక్షులు ఈమని శేషిరెడ్డి, గ్రామ మహిళా విభాగం అధ్యక్షురాలు గుడిబండ్ల లక్ష్మీ, యువజన విభాగం అధ్యక్షులు కోటి రెడ్డి , బీసీ సెల్ అధ్యక్షులు గంట శ్రీనివాస్, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు బుద్దిగము వాసిరెడ్డి, నియోజకవర్గ ఆర్ టి వింగ్ అధ్యక్షులు తన్నీరు అంకమ్మరావు, యద్దనపూడి మండల ముస్లీం మైనార్టీ అధ్యక్షులు షేక్ బుడే, మండల యస్. సి సెల్ అధ్యక్షులు యన్నం శ్రీను, పోలూరు గ్రామ అధ్యక్షులు దొడ్డా రవి కుమార్, జి. రామ కృష్ణ, యం. పి. టి. సి ఖాసీం వలి, రావిపాటి వీరయ్య, అనంతవరం గ్రామ 5 వ వార్డు సభ్యులు సుభాష్, కె. అఖిల్, వలేరు భాస్కర్, లాజర్, రవి, యనమదల గ్రామ తిరునవల్లి హనుమంతరావు, మండవ శ్రీను, నాగేంద్ర, రంగయ్య, రాంబాబు, వివిధ గ్రామాల అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ తిరుణాలకు నిధులు మంజూరు చేయండి-- నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు

కోటప్పకొండ తిరుణాళ్ల నిర్వహణకు తగిన నిధులు మంజూరు చేయాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. వచ్చే నెలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లాలో ప్రసిద్ధ శైవక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారి వార్షిక తిరుణాల మహోత్సవం అత్యంత వైభవంగా జరగనున్న నేపథ్యంలో, తిరుణాల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లకు ప్రభుత్వం నుంచి తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు లక్షలాది మంది భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి తరలివస్తారని, భక్తుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా భద్రత, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య సేవలు, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ వంటి అనేక అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మంత్రికి వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది తిరుణాల నిర్వహణ మరింత పకడ్బందీగా ఉండాలంటే ప్రభుత్వ సహకారం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.అలాగే కోటప్పకొండ కొండపై మరియు అడుగు భాగంలో తాత్కాలిక సదుపాయాల ఏర్పాటు, భక్తుల కోసం షెడ్లు, క్యూలైన్లు, తాగునీటి ట్యాంకర్లు, మరుగుదొడ్లు, పారిశుధ్య కార్మికుల నియామకం వంటి అంశాలకు ప్రత్యేకంగా నిధులు అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. తిరుణాల సమయంలో ఎలాంటి అపరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రిని కోరారు.ఈ సందర్భంగా స్పందించిన రాష్ట్ర



దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కోటప్పకొండ తిరుణాళ్ల ప్రాధాన్యతను గుర్తించి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తిరుణాల నిర్వహణకు అవసరమైన చర్యలను శాఖాపరంగా పరిశీలిస్తామని మంత్రి భరోసా ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. అనంతరం నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి తిరుణాల ఏర్పాట్లపై చర్చించారు, త్వరలో కోటప్పకొండ తిరుణాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్మరియు అన్ని శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో పోలీసు, రెవెన్యూ, వైద్య, ఆర్అండ్బీ, విద్యుత్, పంచాయతీరాజ్, దేవాదాయ శాఖల అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు ఆయన వెల్లడించారు.కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారి తిరుణాలు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినవిగా భావించబడుతున్నాయని, భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహకారం అందేలా తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ప్రజా దర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమం



బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - సీవీఏపీ (పీ-4) కార్యాలయంలో ప్రజా దర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుండి పిర్యాదులు,వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు.

# గ్రామాలకు సంక్రాంతి శోభ



ఉమ్మడి గుంటూరు జిల్లాలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. తెలుగు వారు అత్యంత వైభవంగా నిర్వహించుకునే ఈ పండగకు దేశ, విదేశాల్లోని గుంటూరు, పల్నాడు జిల్లా వాసులు రెండు రోజుల క్రితమే స్వస్థలాలకు చేరుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో నివసించే జిల్లా వాసులు సైతం తరలివచ్చారు. వీరంతా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను అప్యాయంగా కలుసుకుంటున్నారు. యోగక్షేమాలు, గ్రామాల్లో వచ్చిన మార్పులు, అభివృద్ధి గురించి తెలుసుకుంటున్నారు. ప్రధానంగా ఆయా పట్టణాల్లో సాఫ్టవేర్ రంగంలో స్థిరపడిన వారు సొంత ఊళ్లకు వచ్చారు. హైదరాబాద్, సికింద్రాబాద్, బెంగుళూరు, చెన్నైతో పాటు విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి కూడా జిల్లాకు వేలాది మంది వచ్చారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాల్లో ఉన్న జిల్లా వాసులు వారి సొంత గ్రామాలకు వచ్చారు. సొంత వాహనాలు, రైళ్లు, బస్సుల ద్వారా ఎక్కువమంది హైదరాబాద్ నుంచి ఎక్కువ మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఇతర ఉద్యోగులు కుటుంబాలతో జిల్లాకు చేరుకోవడంతో ఆయా కుటుంబాల్లో సంక్రాంతి శోభ కన్పిస్తోంది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబసభ్యులు తమ బంధువల రాకకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బంధువులతో పాటు పలు ప్రాంతాల్లో గ్రామస్తులతో, స్థానికులతో కలిసి సంబరాలు నిర్వహిస్తున్నారు. బుధవారం అన్ని ప్రాంతాల్లో భోగి వేడుకలు నిర్వహించారు. ఇళ్లల్లో ఉండే పనికి రాని కలప, ఇతర వస్తువులను భోగి మంటల్లో వేసి వేడుకలను ఆట, పాటలతో ఘనంగా చేశారు. భోగి పండుగ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్ళు పోయడం, గంగిరెద్దుల విన్యాసాలు, సన్నాయి మేళం, హరిదాసుల కీర్తనలతో గ్రామాల్లో పండగ వాతావరణం కన్పించింది. తరతరాల నుంచి వచ్చిన తెలుగు సంప్రదాయ పద్ధతులను, క్రీడలను నేటి తరం పిల్లలకు తెలిసేలా పలు ప్రాంతాల్లో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరులోని ఎన్‌టీఆర్ స్టేడియం, తూర్పు నియోజకవర్గంలోని కాకుమానువారితోటతో కార్పొరేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. మేయర్, ఎమ్మెల్యేలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొంటున్నారు. వైసిపికి చెందిన పలువురు నాయకులు వేర్వేరు చోట్ల సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

# మేడికొండూరులో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన కలెక్టర్

మేడికొండూరు (గుంటూరు జిల్లా):- మేడికొండూరులో పట్టాదారు పాస్ పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పంపిణీ చేశారు. క్యూఆర్ కోడ్, విశిష్ట సంఖ్యతో ఉన్న భూమి వివరాలతో కూడిన రాజ ముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను మేడికొండూరు మండలం విశదల, వెలువర్తి, డోకిపర్రు గ్రామాల్లో శనివారం జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు, భూ యజమానుల ఆస్తులకు భద్రత కల్పించేలా కొత్త టెక్నాలజీతోహాపట్టాదారు పాస్ పుస్తకం తయారు చేసినట్లు చెప్పారు. గ్రామసభలు నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# జనసేన రాజ్యసభ అభ్యర్థి ఆయనే?




ఈ ఏడాది జనసేనకు మరింత ప్రాతినిధ్యం పెరిగే అవకాశం ఉంది. ఎమ్మెల్సీలతో పాటు రాజ్యసభ పదవులు వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. ఎందుకంటే ఈ ఏడాది రాజ్యసభ తో పాటు ఎమ్మెల్సీ పదవులు పెద్ద ఎత్తున ఖాళీలు కానున్నాయి. అవి కూటమి పార్టీలకే దక్కనున్నాయి. తప్పకుండా జనసేనకు ఈ పదవుల్లో భాగస్వామ్యం దక్కనుంది. రాజ్యసభలో జనసేనకు ఇప్పటివరకు ఛాన్స్ దక్కలేదు. ఎమ్మెల్సీలుగా ఇద్దరికి అవకాశం వచ్చింది. ఈ ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయితే ఆ కోట కింద ఎమ్మెల్సీలు సైతం కూటమికి దక్కనున్నాయి. అందులో కూడా జనసేన ప్రాతినిధ్యం కోరుతుంది. ఒక విధంగా చెప్పాలంటే ఈ ఏడాది జనసేనకు పదవుల కాలం.

నలుగురి పదవీ విరమణ..రాజ్యసభలో నలుగురు సభ్యులు జూన్లో పదవీ విరమణ చేయనున్నారు. ఆ ఖాళీలకు సంబంధించి ఏప్రిల్ లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుంది. వైసీపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమల్ నత్వాని పదవీ విరమణ చేయనున్నారు. టిడిపి సభ్యుడు సానా సతీష్ సైతం ఖాళీ కానున్నారు. అయితే ఆయన పదవి ఆయనకే దక్కే అవకాశం ఉంది. మిగతా మూడు స్థానాలు సైతం కూటమి పార్టీలు సర్దుబాటు చేసుకోనున్నాయి. తప్పకుండా ఒక పదవి జనసేనకు కేటాయించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే గత రెండుసార్లు జనసేన రాజ్యసభ పదవులను కోరుకోలేదు. ఈసారి మాత్రం తప్పకుండా పార్టీకి ఛాన్స్ ఇస్తారు. ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ పదవుల్లో సైతం జనసేనకు ప్రయారిటీ ఉంటుంది. ఇప్పటికే దీనిపై సూత్రప్రాయంగా ఒక నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. నాగబాబుఆశించినా.వాస్తవానికి జనసేనలో మెగా బ్రదర్ నాగబాబుకు రాజ్యసభ పదవి ఇస్తారని పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. గడిచిన ఎన్నికల్లో ఆయన ఎంపీగా పోటీ చేసేందుకు ప్రయత్నించారు. అది వర్క్ అవుట్ కాకపోయేసరికి రాజ్యసభ ద్వారా పెద్దల సభలో అడుగు పెట్టాలన్నది తన అభిప్రాయంగా అనుచరుల వద్ద చెప్పుకున్నారు. అయితే సమీకరణల దృష్ట్యా నాగబాబుకు రాజ్యసభ పదవి ఇవ్వలేదు. దీంతో రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటామని చెప్పారు చంద్రబాబు. అందులో భాగంగా గత ఏడాది మార్చిలో ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. మంత్రిగా మాత్రం ఇంతవరకు అవకాశం రాలేదు. జనసేనలో రాజ్యసభ పదవి కోసం ఎదురుచూసిన ఒక్కగానొక్క నేత అలా తప్పుకున్నట్లు అయింది. ఇప్పుడు జనసేనకు ఆ పదవి ఇస్తే ఎవరికీ దక్కుతుంది అనే చర్చ బలంగా నడుస్తోంది. లింగమనేని రమేష్ పేరు..ఒకవేళ జనసేనకు రాజ్యసభ పదవి ఇస్తే పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ కు అవకాశం ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ఆయన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అత్యంత సన్నిహితుడు.

# కులాలకతీతంగా సామూహిక పొంగళ్ళు



రామకుప్పం :-రామకుప్పంలో సంక్రాంతి పండుగను రైతు కుటుంబాలు విభిన్న రీతిలో జరుపుకుంటాయి. అనాదిగా కులాలకతీతంగా గ్రామదేవతలకు సామూహికంగా పొంగళ్ళు సమర్పించడం ఇక్కడ సంప్రదాయంగా వస్తోంది. ఒక్కోసారి మకరసంక్రాంతి రోజు లేకపోతే సంక్రాంతి తర్వాత వచ్చే బుధవారం పొంగళ్ళు సమర్పణ చేస్తారు. ఉదయం 9గంటలకు రామకుప్పం పట్టణంలోని రైతుకుటుంబాలు రెడ్డివీధి నుంచి బయలుదేరి కంబాలదేవులపల్లె సప్తమాతృక చౌడేశ్వరమ్మ ఆలయం వద్దకు చేరుకుంటారు. అక్కడ అమ్మవారికి తొలిపూజ నిర్వహించి, పొంగళ్ళు సమర్పిస్తారు. అక్కడి నుంచి పేరూరు గ్రామ సమీపంలోని కుంటిగంగమ్మ, రామకుప్పంలోని సల్లాపురెమ్మ, దిగువవీధిగంగమ్మ, రెడ్డివీధి గంగమ్మ, చౌడేశ్వరమ్మ, పెద్దపులెమ్మ, తిరుపతిగంగమ్మ, శివాజీనగర్ గంగమ్మ, రామనగర్ గంగమ్మ, కోదండరామనగర్ గంగమ్మ ఆలయాల్లో పూజలు చేసి పొంగళ్ళు సమర్పిస్తారు. ఆయా ఆలయాల వద్ద స్థానికులు అమ్మవార్లకు కోళ్ళు, గొర్రెలు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఆ మరునటి రోజు స్థానిక దిగువవీధిలో ఎద్దులపండుగను అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. ఈ పండుగను తిలకించేందుకు కుప్పం, పలమనేరు నియోజకవర్గాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల నుంచి వేలాదిగా జనం తరలివస్తారు.

# అమరావతిలో ఆ కులం వారిదే ఆధిపత్యం..





పాత్రికేయులు కొన్ని విషయాలను రహస్యంగా ఉంచుతుంటారు. కానీ, ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణ మాత్రం ఈ పరిధిలోకి రారు. ఈ విషయం అయినా సరే ఆయన దాచుకోరు. ఎటువంటి మొహమాటలు లేకుండా బయటపెడుతుంటారు. ఇప్పుడు అమరావతి విషయంలో రాధాకృష్ణ సంచలన విషయాన్ని బయటపెట్టారు. ఇటీవల వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి అమరావతి విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. సో కాల్డ్ రాజధాని అంటూ విమర్శలు చేశారు. సహజంగా ఇటువంటి విమర్శలను సాక్షి కార్నర్ చేస్తుంది. కానీ, ఆంధ్రజ్యోతి అలా కాదు కదా.. జగన్ చేసిన వ్యాఖ్యలను హైలెట్ చేస్తూ కథనాలను ప్రసారం చేసింది. వాటితోనే ఆగిపోక ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ ఆదివారం నాటి కొత్త పలుకులో జగన్ చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. జగన్, కేసీఆర్ ను కలిపి విమర్శించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సచివాలయంలోకి రాలేదని.. ప్రగతి భవన్ కేంద్రంగానే ఆయన సమీక్షలు, సమావేశాలు నిర్వహించే వారని.. ఆయన ఎక్కడ ఉంటే అదే సచివాలయం అనే వారిని రాధాకృష్ణ గుర్తు చేశారు. అంతేకాదు, నది ఒడ్డున ఉన్న అమరావతి మీద జగన్ కూడా అదే స్థాయిలో విమర్శలు చేస్తున్నారని.. లండన్ నుంచి మొదలుపెడితే పారిస్ వరకు ప్రతి రాజధాని నది ఒడ్డున లేదా అంటూ రాధాకృష్ణ గుర్తు చేశారు. మొత్తంగా కెసిఆర్, జగన్ ను కలిపి విమర్శించారు. తద్వారా రాజధాని పట్ల జగన్ కున్న వైఖరిని తీవ్రస్థాయిలో ఎండగట్టారు. అమరావతి విషయం రాసుకుంటూ రాధాకృష్ణ ఒక విషయాన్ని బయటపెట్టారు. అమరావతి మీద జగన్మోహన్ రెడ్డికి ఆ స్థాయిలో ఆగ్రహం ఉండడానికి ప్రధాన కారణం ఒక కులం అని.. ఆ కులం వారు అమరావతిలో ఎక్కువగా ఉన్నారని జగన్ కోపమని రాధాకృష్ణ స్పష్టం చేశారు. ఒకవేళ అమరావతిలో ఆ కులం వారు ఎక్కువగా ఉన్నప్పటికీ.. రోజులు గడిచేకొద్దీ ఆ కులం వారి ఆధిపత్యం తగ్గిపోతుందని రాధాకృష్ణ స్పష్టం చేశారు. దీనికి హైదరాబాద్ నగరాన్ని ఉదాహరణగా చూపించారు. ఆ తర్వాత అమరావతి నగరం అభివృద్ధి చెందుతుందని.. కాకపోతే హైదరాబాద్ స్థాయిలో డెవలప్ కాలేదని రాధాకృష్ణ సంచలన విషయాన్ని ప్రకటించారు. అంటే అమరావతి నగరంలో ఆ కులం వారి ఆధిపత్యం ఉందని, ఆ నగరం హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి కాలేదని రాధాకృష్ణ స్పష్టం చేశారు. మరి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన తర్వాత వైసిపి వాళ్ళు ఎలా ఊరుకుంటారు? సో కాల్డ్ క్యాపిటల్ అని జగన్ విమర్శించినప్పుడు భూతద్దం పెట్టి చూసిన రాధాకృష్ణ.. తను అమరావతిలో ఒక కులం వారు ఎక్కువగా ఉన్నారని, హైదరాబాద్ నగరం స్థాయిలో అభివృద్ధి చెందదని అన్నప్పుడు.. వైసిపి వాళ్ళు మాత్రం ఎందుకు ఊరుకుంటారు..

# వెల్ఫేర్ సెంటర్ నందు సంక్రాంతి సంబరాలు - 2026



దశాబ్దాల గుంటూరు తూర్పు నియోజకవర్గ వాసుల కలను కూటమి ప్రభుత్వ నెరవేరుస్తు మొదటిసారి గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గంలోని కాకుమాను వారి తోట 7వ లైన్ నందలి వెల్ఫేర్ సెంటర్ నందు సంక్రాంతి సంబరాలు - 2026 ప్రారంభోత్సవ వేడుకల్లో ముఖ్య అత్యధిక పాల్గొని, మహిళలకు ముగ్గుల పోటీలు ప్రారంభించి, గాలిపటాలు ఎగురవేసి తదుపరి మీడియా ప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతున్న గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) గారు, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నసీర్ గారు. ఈ కార్యక్రమంలో ూ్రా×ణజ చైర్మన్ డేగల ప్రభాకర్ గారు, డిప్యూటీ మేయర్ షేక్ సంజీల గారు, జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు గారు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామాయపట్నం పోర్టుపై జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సమీక్ష



రామాయపట్నం (ప్రకాశం):-రామాయపట్నం పోర్టుపై జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. నిర్మాణ ప్రాంతంలో అధికారులతో సమావేశమయ్యారు. పనుల పురోగతి, భూ సేకరణపై ఆరా తీశారు. డ్రెడ్జింగ్, బెర్త్ వర్క్స్, ఆన్ షోర్ వర్క్స్, రైల్వే లైన్ నిర్మాణ పనులు, రోడ్ వర్క్స్ తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, పోర్టు స్పెషల్ కలెక్టర్ రాజశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది



ప్రకాశం:- శుక్రవారం పొన్నలూరు మండలం వెల్లటూరు గ్రామంలో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజ నేయస్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూ సమస్యల్ని పరిష్క రించడానికి ప్రభుత్వం రీ సర్వే చేపట్టి రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తోంది. కొండేపి నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ క్లినిక్ లు ఏర్పాటు చేస్తాం అని ఆయన హామీనిచ్చారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు. అలాగే నేడు ఒంగోలులో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొన్నారు.

# నేటివ్ అరకు కాఫీ స్టాల్‌ను సందర్శించి కాఫీని ఆస్వాదించిన నరసరావుపేట ఎమ్మెల్యే




రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నేటివ్ అరకు కాఫీ స్టాల్‌ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శనివారం ఉదయం సందర్శించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కాఫీ స్టాల్ వద్దకు చేరుకున్న ఆయన, అక్కడ అందిస్తున్న స్వచ్ఛమైన అరకు కాఫీని తాగి ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ, అరకు ప్రాంతానికి చెందిన కాఫీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, గిరిజన రైతులు కష్టపడి పండించే ఈ కాఫీకి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇటువంటి నేటివ్ అరకు కాఫీ స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే సమాజం పురోగతి సాధిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక సంక్షమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, అందులో భాగంగానే ఈ అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా స్థానిక ఉపాధి పెరగడంతో పాటు, నాణ్యమైన ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం వల్ల గిరిజన రైతులకు మార్కెట్ లభించడమే కాకుండా, మహిళలకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి స్టాల్స్‌ను మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన సూచించారు.

# గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుండి సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నారు



గుంటూరు నగర ప్రజలకు ఆహ్లాదకరంగా, ఆనందకర వాతావరణంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను చాటేలా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుండి సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. జిఎంసి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలపై నగర మేయర్, కమిషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్ లతో కలిసి నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, సంక్రాంతి సంబరాలను ఈ ఏడాది తొలిసారిగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని కాకుమానువారితోటలోని ప్రభుత్వ స్థలంలో కూడా నిర్వహించనున్నామన్నారు. 11వ తేదీ నుండి ఎన్టీఆర్ స్టేడియంలో, 13వ తేదీ నుండి కాకుమానువారితోట స్థలంలో సంక్రాంతి సంబరాలు జరుగుతాయన్నారు. ఇక నుండి ప్రతి ఏడాది నగరపాలక సంస్థ పరిధిలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో సంబరాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వివిధ క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో జరిగే సంబరాల్లో నగర ప్రజలకు విస్తృతంగా పాల్గొని ఆనందించాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, ఈ ఏడాది మరింతగా అలరించేలా సంబరాలను రూపొందించామమని తెలిపారు. ఎన్నో ఏళ్ల నుండి గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కూడా సంక్రాంతి సంబరాలు నిర్వహించాలన్న ప్రజల కోరిక మేరకు స్థానిక శాసన సభ్యులు నసీర్ కృషితో ఈ ఏడాది అక్కడ కూడా 3 రోజులపాటు అంగరంగ వైభవంగా సంబరాలు జరుగనున్నాయన్నారు. సంబరాల ప్రారంభోత్సవ సందర్భంగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు 666 మంది శాస్త్రీయ నృత్య కళాకారులతో నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు. నగరంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీనియర్ సిటిజన్ల భాగస్వామ్యంతో సంక్రాంతి సంబరాలు జరుగుతాయన్నారు. సంబరాల్లో నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సెమీ మెకనైజ్డ్ ఇసుక రీచ్‌లను గుర్తించండి



భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో 24 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఏప్రిల్ నుంచి మార్చ్ వరకు సెమీ మెకనైజ్డ్ కొత్త ఇసుక రీచ్‌లను గుర్తించాలన్నారు.

## కృష్ణా జిల్లాలో మరో ఇసుక రీచ్‌కు సన్నాహాలు..!



కృష్ణా జిల్లాలో మరో ఇసుక రీచ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. జిల్లాలో ప్రస్తుతం 4 ఇసుక రీచ్‌లు ఉన్నాయి. నార్త్ వల్లూరు, రొయ్యూరు, చోడవరం, పడమటలంకలో ఉన్న ఇసుక రీచ్‌లలో 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉంది. ఘంటసాల మండలం పాపవినాశనంలో మరో రీచ్‌ను ఏర్పాటుకు కలెక్టర్ చర్యలు చేపట్టారు. టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# శనగ రైతులకు మేలు చేస్తాం

శనగ రైతుల సమస్య లను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి మేలు జరిగేలా చర్యలు తీసుకుంటానని, మొత్తం కొనుగోలు చేసేలా చూస్తానని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి పేర్కొ న్నారు. స్థానిక విష్ణుప్రియ కన్వెన్షన్ హాలులో శనివారం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన శనగ రైతుల సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి దిగుమతయ్యే శనగలపై ఎక్కువ సుంకం విధించే విధంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. శనగ రైతులు అనేక అంశాలను సభ దృష్టికి తెచ్చారని వీటన్నింటినీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఒంగోలు, మద్దిపాడు, కనిగిరి మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆర్.వెంకట్రావు, మన్నం ప్రసాద్, శ్రీనివాసరావు మాట్లాడుతూ శనగ రైతుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అవసరమైతే కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి ఆధ్వర్యంలో ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు.



స్థానిక విష్ణుప్రియ కన్వెన్షన్ హాలులో శనివారం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన శనగ రైతుల సదస్సులో ఆయన మాట్లాడారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసరావు మాట్లాడుతూ శనగ రైతులకు మేలు జరిగే విధంగా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కావూరి వాసు అధ్యక్షతన జరిగిన సదస్సులో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి, పీవీ కృష్ణారెడ్డి, ఉన్నం సింహాద్రినాయుడు, వైవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో మీకోసం కార్యక్రమం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం మచిలీపట్నంలోని కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మేరకు కలెక్టర్ డి.కె. బాలాజీ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమంలో పాల్గొని సంబంధిత అధికారులకు అర్జీలు అందించి, పరిష్కారం పొందాలని ఆయన సూచించారు.



# 'మన మిత్ర'తో వాట్సాప్‌లోనే పోలీస్ సేవలు

గుంటూరు జిల్లాలో 'మన మిత్ర-వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సులభంగా పోలీస్ సేవలు పొందవచ్చని ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం తెలిపారు. ఇకపై ఎఫ్ఐఆర్ కాపీ, స్టేటస్, ఈ-చలానా వివరాల కోసం స్టేషన్‌కు వెళ్లాల్సిన పనిలేదు. 95523 00009 నంబర్‌కు వాట్సాప్‌లో Hi అని మెసేజ్ చేస్తే చాలు. మెనూలో పోలీస్ సేవలను ఎంచుకుని వివరాలు పొందవచ్చు. ప్రజలు ఈ సదుపాయాన్ని వాడుకోవాలని ఎస్పీ కోరారు.



# బుల్లెట్ బండిని గెలుచుకున్న గుంటూరు కోడి పుంజు

కృష్ణా జిల్లా బంటుమిల్లిలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కోడిపందేలలో రాజధాని ప్రాంతం నుంచి తుళ్లూరుకి చెందిన కోడి పుంజు పందెంలో నెగ్గింది. దీంతో నిర్వాహకులు వారికి బుల్లెట్ బండిని బహుమతిగా అందజేశారు. బుల్లెట్ వాహనం ఖరీదు సుమారు రూ.2.50 లక్షల పైన ఉంటుందని చెబుతున్నారు. పందేలను వీక్షించేందుకు భారీగా జనం గుమిగూడారు.



# ఉపాధి కల్పించేలా... ఆస్తులు సృష్టించేలా...



స్వర్ణాంధ్ర సాధనకు జీ రామ్ జీ పథకాన్ని వేదికగా చేసుకోవాలి

వ్యవసాయ పనులకు ఆటంకం కలగని విధంగా జీ రామ్ జీ అమలు

బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్, మంత్రి దుర్గేష్ తో జరిపిన భేటీలో సీఎం చంద్రబాబు

వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి ప్రచారానికి కూటమి కార్యాచరణ

అమరావతి, జనవరి 10: పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు... గ్రామాల్లో ఆస్తులను సృష్టించేలా వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో తెచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్(గ్రామీణ్)- వీబీ జీ రామ్ జీ పథకంపై ప్రజలకు, లబ్దిదారులకు వివరించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఈ మేరకు శనివారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్, జనసేన తరపున మంత్రి కందుల దుర్గేష్ భేటీ అయ్యారు. ఈ భేటీలో జీ రామ్ జీ పథకం అమలు పైనా... ఈ పథకం ద్వారా రాష్ట్రానికి... పేదలకు ఎలాంటి మేలు జరుగుందన్న అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని తెచ్చింది. కొత్త మార్గదర్శకాల ద్వారా గతానికంటే 25 రోజులు ఎక్కువగా పేదలకు ఉపాధి కల్పించే అవకాశం లభించింది. దీంతో పాటు.. రైతులకు, వ్యవసాయ పనులకు ఇబ్బంది లేకుండా చూసేలా నిబంధనలు విధించింది. దీని వల్ల అటు కూలీలకు.. ఇటు రైతులకు మేలు జరిగేలా చూసింది. ఇప్పటి వరకు నరేగా పనుల్లో టీడీపీ హయాంలో మాత్రమే ఆస్తుల కల్పన జరిగింది. నరేగా పనుల్లో భాగంగా సుమారు 25 వేల కిలో మీటర్ల మేర రోడ్లు వేశాం. కానీ గత ప్రభుత్వం దీన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. గ్రామాల్లో ఆస్తుల కల్పనను నిర్లక్ష్యం చేసింది. ఇప్పుడు జీ-రామ్-జీ పథకాన్ని పక్కాగా ఇంప్లిమెంట్ చేయడం ద్వారా గ్రామాల్లో వివిధ రకాల వసతులు కల్పించవచ్చు. నరేగా పథకంతో పోలిస్తే... జీ-రామ్-జీ స్కీంలో అదనంగా ఇంకొన్ని పనులు చేసుకునే వెసులుబాటు ఉంది. సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాట్లను ఈ స్కీం పరిధిలోకి తెచ్చారు. ఇలాంటి వాటి వల్ల గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరుతాయి."అని సీఎం చెప్పారు.

**స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలకు అనుగుణంగా.**

"రాష్ట్రాన్ని 10 సూత్రాల ఆధారంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఆ దిశగా పని చేస్తోంది. ఇప్పుడు నిర్దేశించుకున్న 10 సూత్రాల అమలుకు జీ-రామ్-జీ స్కీం ఉపయోగపడుతుంది. ఆయా సూత్రాల అమలుకు జీ-రామ్-జీ స్కీంలోని అంశాలు ఏ మేరకు ఉపకరిస్తాయో విశ్లేషించుకుని ప్రణాళికలు రూపొందించాలి. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలిగితే.. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయగలుగుతాం. ఈ స్కీంలో భాగంగా

గ్రామాల్లో గోకులాలు నిర్మించుకోవచ్చు... ప్లాంటేషన్ చేసుకోవచ్చు... పశు గ్రాసం పండించుకుని ఉపాధి కల్పించవచ్చు. అలాగే ప్రతి ఇంటికి తాగునీరు అందించే జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార వంటి పథకాలను ఈ స్కీంకు అనుసంధానం చేయవచ్చు. పాఠశాలలు, ఆస్పత్రులు, కమ్యూనిటీ సెంటర్లు ఇలాంటి వాటిని నిర్మించుకోవడం లేదా రిపేర్లు చేసుకోవడం వంటి వాటి ద్వారా ఆస్తులను మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చు. ఇలా ప్రణాళికబద్ధంగా వెళ్లడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులను ఈ స్కీం ద్వారా సమకూర్చుకునే అవకాశం ఉంటుంది.. అదే సమయంలో గ్రామ వికాసం సాధ్యమవుతుంది. గ్రామ సభల్లో ఏయే పనులు చేపట్టాలనే అంశంపై ఆమోదం తీసుకోవడం... అలాగే ఏయే రోజుల్లో పనులు చేపట్టాలనే విషయం మీద కూడా గ్రామ సభల్లో చర్చించి... గ్రామస్థుల సూచనలను పరిగణనలోకి తీసుకుని నోటిఫై చేయాలి. అలాగే జీ రామ్ జీ స్కీం కింద ఎలాంటి పనులు చేపడుతున్నామనే విషయాన్ని ఆన్ లైన్లో పొందుపరచాలి. ప్రణాళిక బద్ధంగా వికసిత భారత్, స్వర్ణాంధ్ర -- 2047 లక్ష్యాలు నెరవేరుతాయి. దీనిపై ఓ పక్క మూడు పార్టీలు ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తూనే.. మరోవైపు అసెంబ్లీలో కూడా చర్చ చేపడతాం. డిప్యూటీ సీఎంతో కూడా మూడు పార్టీలకు చెందిన నేతలు సమావేశమై.. ఆయన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఆస్కారం: మంత్రి కందుల దుర్గేష్**

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..."సీఎం చంద్రబాబు 2014-19 మధ్య కాలంలో సీఎంగా ఉన్నప్పుడు ఉపాధి హామీ కింద గ్రామాల్లో ఎన్నో ఆస్తులను సృష్టించగలిగారు. ఇప్పుడు జీ రామ్ జీ పథకం ద్వారా నీటి భద్రత, గ్రామాల్లో మౌలిక వసతులు, జీవనోపాధికి ఆసరాగా నిలవడం, అలాగే వివిధ నిర్మాణాలు చేపట్టవచ్చు. ముఖ్యంగా గ్రామాల్లో, అటవీప్రాంతాల్లో చెక్ డ్యాంల నిర్మాణం ద్వారా నీటి సంరక్షణ, భూగర్భ జలాల వృద్ధి వంటి అంశాలపై ఫోకస్ పెట్టవచ్చు. ఎలాంటి అవినీతికి తావు ఇవ్వకుండా... ఈ పథకం అమలు చేసేలా కేంద్రం రూపొందించిన నిబంధనలు బాగున్నాయి. ఇందులో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు... స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేసేలా ఈ స్కీంను కేంద్రం రూపొందించింది."దీనిపై త్వరలో డిప్యూటీ సీఎంతో భేటీ జరుపుతాం. అని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

**అవినీతికి తావు ఇవ్వని విధానం...: మాధవ్**

బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్ మాట్లాడుతూ..."గ్రామీణ స్థాయిలో ఉపాధి కల్పించే నిమిత్తం కొత్తగా తెచ్చిన జీ రామ్ జీ పథకంలో అవినీతికి తావు లేకుండా పటిష్టమైన వ్యవస్థను తీర్చిదిద్దారు. పూర్తి స్థాయిలో సాంకేతికతను వినియోగిస్తూ.. పథకాన్ని కేంద్రం రూపొందించింది. జియో రిఫరెన్స్ తో పాటు బయో మెట్రిక్ జియో స్పేషియల్ టెక్నాలజీ ద్వారా పథకాన్ని పర్యవేక్షించే అవకాశం ఉంది. గతంలో మాదిరిగా ఉపాధి శ్రామికులకు దినసరి వేతనాల చెల్లింపుల్లో కూడా జాప్యం జరగదు. ఈ పథకం ద్వారా ఉపాధితో పాటు.. ఆస్తుల కల్పనకు పెద్ద ఎత్తున ప్రాధాన్యతిచ్చే దిశగా కేంద్రం పని చేస్తోంది. పీఎం గతి శక్తితో అనుసంధానం ద్వారా అందరికి అభివృద్ధి ఫలాలు అందేలా కేంద్రం జాగ్రత్తలు తీసుకుని ఈ పథకాన్ని రూపొందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో ఈ పథకం ఏపీలో సమర్థవంతంగా అమలు అవుతుంది. అవకాశాలను అందిపుచ్చుకునే నాయకత్వం ఇప్పుడు ఏపీలో అధికారంలో ఉంది. కాబట్టి...ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది."అని మాధవ్ చెప్పారు. ఈ సమావేశంలో కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంలోని అంశాలను పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు సీఎంకు వివరించారు. అలాగే నరేగా పథకంలో కవర్ కాని కొన్ని అంశాలను జీ రామ్ జీ పథకంలో కవర్ చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

# నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు నిర్దేశిత నిబంధనల మేరకే నిర్మాణాలు చేపట్టాలి

నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు నిర్దేశిత నిబంధనల మేరకే నిర్మాణాలు చేపట్టాలని, లేకుంటే మార్టిగేజ్ మంజూరు చేయబోమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం కమిషనర్ విజయపురి కాలనీ, అశోక్ నగర్, శ్యామల నగర్, అరండల్ పేట తదితర ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను, ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, అరండల్ పేటలో అనుమతి లేకుండా చేస్తున్న నిర్మాణంను గమనించి, పట్టణ ప్రణాళిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి, దానిని తొలగించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబంధనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. భవనాలు నిర్మాణ



దశలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. భవనం నుండి మేజర్ డ్రైన్ వరకు డ్రైనేజి కనెక్షన్ వారే ఇచ్చుకోవాలన్నారు. ప్రదానంగా సెట్ బ్యాక్ పోర్షన్ లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీకి ప్లాన్ లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్ మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ నిర్వాహకులే డ్రైనేజి లైన్ ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి చేయాలని ప్రజారోగ్య అధికారులను ప్రదాన రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పర్యటనలో ఈఈ వేణుగోపాల్, డిఈఈ సతీష్, ఎస్ఎస్ ప్రసాద్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంబటి పాట వెనుక పవన్? వైసీపీ నేత షాకింగ్..!



ఏపీలో గత కొన్నేళ్లుగా ప్రతీ ఏడాది సంక్రాంతి సందర్భంగా ఓ పాట రూపొందించడం, దానికి తానే స్వయంగా డ్యాన్స్ చేయడం వైఎస్సార్సీపీ నేత అంబటి రాంబాబుకు అలవాటుగా మారింది. వైసీపీ హయాంలో అప్పటి సీఎం వైఎస్ జగన్ ను కీర్తిస్తూ ఇలా పాటలు చేయడం ప్రారంభించిన అంబటి.. కూటమి ప్రభుత్వం వచ్చాక రూటు మార్చారు. కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ ఆయన రూపొందించిన తాజా పాట ఇవాళ రిలీజ్ చేశారు. అంతే కాదు దీని వెనుక ఉన్న ఓ కీలక కారణాన్ని కూడా బయటపెట్టారు.ప్రభుత్వానికి కౌంటర్ గానే ఈ సంక్రాంతి పాట రూపొందించారని వచ్చిన విమర్శలపై అంబటి స్పందించారు. ఇది కౌంటర్ కాదు , ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను ఐదు నిమిషాల పాటలో ఇమిడ్చే ప్రయత్నం చేసి సక్సెస్ అయ్యామని తెలిపారు. రెండు నెలలుగా ప్రిపేర్ చేసి ఇవాళ ప్రెజెంట్ చేశామని తెలిపారు. ఇందులో హద్దులు మీరిన విమర్శలు లేవన్నారు. పచ్చినిజాలే ఉన్నాయి, వాటిని ప్రజలు ఇవాళ కాకపోతే రేపు గ్రహిస్తారని, కూటమి ప్రభుత్వాన్ని కూలుస్తారని తెలిపారు. తాను సత్తెనపల్లి నుంచి తాను గుంటూరుకు వచ్చేయడం వల్ల ఇక్కడే ఈ పాట చేశామన్నారు.

# పవన్ కల్యాణ్‌ను అభినందించిన ప్రధాని మోదీ



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మార్షల్ ఆర్ట్స్ లో సాధించిన అంతర్జాతీయ గుర్తింపు పై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల జల్లు కురిపించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. జపనీస్ కత్తి సాము అయిన కెంజుట్సులో ప్రవేశం పొందడంపై పవన్ ను ప్రధాని మోదీ ప్రశంసించారు. సినిమా, రాజకీయాలు వంటి బిజీ లైఫ్ లోనూ ఎంతో కఠినమైన ఈ మార్షల్ ఆర్ట్స్ ను పవన్ కల్యాణ్ అభ్యసించడం పవన్ కల్యాణ్ నిబద్ధతకు నిదర్శనం అని ప్రశంసించారు.ఏపీ ఉపముఖ్యమంత్రి, నటుడు పవన్ కల్యాణ్ కు ప్రధాని మోదీ అభినందనలు

తెలిపారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము అయిన కెంజుట్సులో పవన్ కల్యాణ్ ప్రవేశం పొందడంపై అరుదైన ఘనత సాధించారని ప్రధాని మోదీ ప్రశంసించారు. పవన్ కల్యాణ్ విజయం యువతరానికి ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోందని ప్రధాని పేర్కొన్నారు. కొత్త కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఏదీ అడ్డంకి కాదని పవన్ కల్యాణ్ నిరూపించారని ప్రధాని మోదీ అభినందించారు."జపనీస్ మార్షల్ ఆర్ట్స్ లో మీ విజయం స్ఫూర్తిదాయకం. దశాబ్దాలపాటు సాధనతో యువతకు మీరు అద్భుతమైన సందేశం ఇచ్చారు. మీరు ఫిట్ ఇండియా కార్యక్రమాలకు స్ఫూర్తిని ఇవ్వాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ప్రధాని మోదీ ఆత్మీయ సందేశం పట్ల పవన్ కల్యాణ్ స్పందిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని పంపిన లేఖ తనకు దక్కిన గొప్ప గౌరవమని, ఇది తనలో మరింత ప్రోత్సాహాన్ని నింపిందని స్పష్టం చేశారు. ఇలాంటి యుద్ధ కలలు తనకు ఒత్తిడిని తట్టుకునే శక్తిని, ఏకాగ్రతను ఇచ్చాయని వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రధాని తీసుకువచ్చిన ఫిట్ ఇండియా కార్యక్రమం ఆయన దూరదృష్టికి నిదర్శనమని పవన్ తెలిపారు. ఇక జపాన్ వెలుపల గుర్తింపు పొందిన అతికొద్ది మంది భారతీయుల్లో పవన్ ఒకరిగా నిలిచారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ను 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే విశిష్టమైన పురస్కారంతో సత్కరించింది.

## ఏపీలో మరొకరికి క్యాబినెట్ హోదా

అల్లూరి :-ఏపీ ప్రభుత్వం వరుసగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా సలహాదారుల నియామకంలో ఎంతో పారదర్శకంగా వ్యవహరిస్తోంది. ఆయా రంగాల్లో నిపుణులు, నిష్ణాతులను మాత్రమే ఎంపిక చేస్తోంది. తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డికి క్యాబినెట్ హోదా కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్యాబినెట్ హోదాకు అనుగుణంగా జీతభత్యాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖను ప్రభుత్వం ఆదేశించింది. అయితే మొన్ననే ప్రకృతి వైద్యుడు మంతెన సత్యనారాయణ రాజుకు సలహాదారు పదవి ఇచ్చిన సంగతి తెలిసిందే. మరోవైపు కార్టూనిస్ట్ శ్రీధర్ కు సైతం సలహాదారు పదవి ఇచ్చిన సంగతి తెలిసిందే.గత ఏడాది మేలో.. ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డికి గత ఏడాది మే నెలలోనే ఎస్టి కమిషన్ చైర్మన్ పదవి దక్కింది. ఆయనది అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం. బొజ్జి రెడ్డి ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఆయన బిజెపిలో చేరి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ప్రభుత్వం గుర్తించి కీలకమైన ఎస్టి కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చింది. ఇప్పటివరకు నామినేటెడ్ పదవుల్లో ఉన్న ముగ్గురుకి క్యాబినెట్ హోదా కల్పించింది ఏపీ ప్రభుత్వం. వీరిలో ఏపీఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ ఒకరు. మరొకరు మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ. ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కు సైతం క్యాబినెట్ హోదా కల్పించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు



ఆ జాబితాలో చేరారు ఎస్టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి. బిజెపి లో సీనియర్ నేతగా..అల్లూరి జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గంలో ఈసారి టిడిపి గెలిచింది. ఓ సామాన్య అంగన్వాడీ కార్యకర్త శిరీష దేవి టిడిపి తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. ఆమె గెలుపు వెనక బొజ్జిరెడ్డి కృషి ఉంది. మొదట్లో గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. అటు తరువాత ఆర్ఎస్ఎస్ లో కూడా కీలకంగా పని చేశారు. 2009లో జరిగిన ఎన్నికల్లో బిజెపి తరపున రంపచోడవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్న ఆయనకు.. కూటమి ప్రభుత్వం ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చింది. రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో ఉంటారు. ఆయనకు క్యాబినెట్ హోదా కొనసాగనుంది.


## మౌలిక సదుపాయలకు కల్పిస్తాం : మంత్రి నారాయణ

అమరావతి : రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు మునిసిపల్ మంత్రి పి.నారాయణ తెలిపారు. అమరావతి మండలం కర్లపూడి నుంచి తుళ్లూరు మండలం అనంతరం వరకు రూ.3.90 కోట్లతో 2.9 కిలో మీటర్ల పొడవున రోడ్డు నిర్మాణంకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అమరావతిలో పలు ప్రాజెక్టులకు ల్యాండ్ పూలింగ్ జరుగుతుందన్నారు. అమరావతి



మండలంలోని 3 గ్రామాల్లో మొదటి రోజే 1000 ఎకరాలు పూలింగ్ కు ఇచ్చారని తెలిపారు. మూడు గ్రామాల్లో 25 శాతం ల్యాండ్ పూలింగ్ పూర్తయిందన్నారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రైతులను ఒప్పించి రాజధాని అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అమరావతి అభివద్ధి జరగాలంటే ఇన్నర్ రింగ్ రోడ్డు,ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ అవసరం అన్నారు. నెల రోజుల్లోగా భూ సమీకరణ 80 శాతం పూర్తి కాగానే మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసి టెండర్లు పిలుస్తామన్నారు. రైతులకు ఇచ్చే ప్లాట్ లలో ముందుగా రెండు వరుసల రోడ్లు పూర్తి చేస్తామన్నారు. కర్లపూడి నుంచి అనంతరం వరకు రహదారి బాగాలేదని సోమవారం రైతులు అడిగిన వెంటనే మంజూరు చేయించామని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామన్నారు. రైతులు అడిగిన వెంటనే రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయించి కాంట్రాక్ట్ సంస్థకు పనులు అప్పగించామని తెలిపారు. వారం రోజుల్లోగా రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ రాజధాని నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులకు ముందుగా ప్రకటించిన ప్యాకేజి ప్రకారం అన్ని వసతులతో రిటర్నబుల్ ప్లాట్లు అందిస్తామన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి పాఠశాల రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ గారు



వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్డులో గల గీతాంజలి స్కూల్ ప్రాంగణంలో పాఠశాల సిల్వర్ జూబ్లీ (రజతోత్సవ)ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గారు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వేడుకను జీవీ గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జీవీ గారు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పాఠశాల దశలోనే పడుతుందని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో గీతాంజలి స్కూల్ 25 ఏళ్లుగా విశేష కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర గారు, రాష్ట్ర గ్రంథలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు గారు , డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు గారు చైర్మన్ మన్నవ మోహన కృష్ణ గారు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి సంప్రదాయం గుంటూరుకి అంటింది..



గోదావరి జిల్లాల్లో అల్లుళ్లకు పిండి వంటల మర్యాద సంప్రదాయమే. కానీ ఈసారి ఆ సంప్రదాయాన్ని ఇప్పటివరకు ఎక్కడాలేను మరో స్థాయికి తీసుకెళ్లారు గుంటూరు జిల్లా తెనాలి దంపతులు. మొదటి సంక్రాంతికి వచ్చిన అల్లుడికి ఏకంగా 158 రకాల పిండి వంటలతో విందు భోజనం ఏర్పాటు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు దంపతులు. మామూలుగా గోదావరి జిల్లాలో పండుగలకు వచ్చిన అల్లుళ్లకు ఎక్కువ సంఖ్యలో పలు రకాల పిండి వంటలు వండి పెట్టడం మనం ప్రతి సంవత్సరం చూస్తున్నాం. కానీ ఈ సంక్రాంతి పండుగకు గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వందనపు మురళీకృష్ణ దంపతులు.. ఇంటి అల్లుడికి ఊహించని అదిరే రేంజ్‌లో ట్రీట్ ఇచ్చారు. అల్లుడు శ్రీదత్త గోదావరి జిల్లా రాజమండ్రికి చెందినవారు కావడంతో.. వారి లెవల్‌కు ఏ మాత్రం తగ్గకుండా పండుగ విందు ఏర్పాటు చేశారు. ఏకంగా 158 రకాల పిండి వంటలతో విందు భోజనం వడ్డించి సర్‌ప్రైజ్ చేశారు. మురళీకృష్ణ దంపతుల కుమార్తె మౌనికను రాజమండ్రి వాసి శ్రీదత్తకు ఇచ్చి గత ఏడాది వివాహం జరిపించారు. పెళ్లయ్యాక మొదటి సంక్రాంతి పండుగ సందర్భంగా గోదావరి జిల్లా వారికి మనం ఏమాత్రం తీసిపోము అనే

రీతిలో 158 రకాలతో విందు భోజనం ఏర్పాటు చేయడంతో కొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టినట్ల గుంటూరు జిల్లా వాసులకు అనిపించింది.

# గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో వడ్డే ఓబన్న 119వ జయంతి వేడుకలు



ఓబన్న జీవిత చరిత్రను పాఠ్యపుస్తక రూపంలో తీసుకురావాలన్న పెద్దల సూచనను స్వాగతిస్తూ, ఆ దిశగా తప్పకుండా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఇలాంటి మహనీయుల జీవితాలను చిన్న వయసు నుంచే పిల్లల మనసుల్లో నాటాలన్న నారా లోకేష్ గారి ఆలోచనను వారి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అలాగే గుంటూరు నగరంలో ప్రవేశించే ప్రధాన రహదారుల వెంట మహనీయుల విగ్రహాలను బ్యూటిఫికేషన్, గ్రీనరీతో ఏర్పాటు చేయాలని గతంలో కమిషనర్ ను కోరామని, త్వరలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరు నగర ప్రవేశద్వారంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరాతామని, నగరంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరికి ఆయన ధైర్యసాహసాలు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. చివరిగా వడ్డే ఓబన్న వంటి మహనీయుడిని గుర్తించి జయంతిని అధికారికంగా నిర్వహించిన కూటమి ప్రభుత్వానికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

ధైర్యం, సాహసం, త్యాగానికి ప్రతీక వడ్డే ఓబన్న : ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 119వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పార్టీ నేతలు, బీసీ నాయకులు, వడ్డెర సంఘ ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందకరం, గర్వకారణమని,ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు ప్రతిపాదనలు చేసిన వడ్డెర సంఘ నాయకులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి కృతజ్ఞతలు తెలిపారు. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు జీవో జారీ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, బీసీ మంత్రి సవిత గారికి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వడ్డే ఓబన్న అంటేనే ధైర్యం, సాహసం, స్వాతంత్ర్య భావన, త్యాగం, స్నేహానికి ప్రతిరూపమని, స్వాతంత్ర్యం, ప్రజల శ్రేయస్సు కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. నేటి సమాజంలో కూడా అహంకారం, అవివేకం, అయోమయం, వెనుకబాటుతనంపై ప్రతి ఒక్కరూ వడ్డే ఓబన్నలాగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా ధైర్యం, సాహసం, త్యాగం, స్నేహం నిలుస్తాయని మహనీయుల చరిత్ర మనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని అన్నారు. వడ్డే

# పశు వైద్య శిబిరాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

జిల్లాలో ఉచిత పశు వైద్య శిబిరాలను. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. పశు వైద్య శిబిరాల పోస్టర్లను కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్. కె. వి. వి. సత్య నారాయణ మాట్లాడుతూ అన్ని మండలాల్లో పశువైద్యాధికారుల సారథ్యంలో రెండు బృందాలను ఏర్పాటుచేసి శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఉచిత పశు వైద్య శిబిరాలలో గొర్రెలు, మేకలకు, పెద్ద పశువులకు, లేగ దూడలకు ఉచితంగా నట్టల నిర్మూలన మందులు వేయడం జరుగుతుందని చెప్పారు. గొర్రెలకు బొబ్బ వ్యాధి నిరోధక టీకాలు, కోళ్లలో కొక్కెర తెగులు



నివారణ టీకాలు, అనారోగ్య పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తామని తెలిపారు. రైతులు ఉచిత పశువైద్య శిబిరాలలో అందించే పశు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అన్నీ తాడేపల్లి ప్యాలెస్‌తోనే లింక్.. త్వరలో శిక్ష తప్పదు:



వైసీపీపై భానుప్రకాశ్ రెడ్డి మరోసారి ఫైర్ అయ్యారు. గోశాల నుంచి గోవిందుడి వరకు వైసీపీ నాయకులు ఆధారాలు సృష్టించి తమపై అపచారం మోపుతున్నారని ఆయన ఆరోపించారు.వైసీపీ నాయకులపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వైసీపీ నాయకులు రాజకీయ నిరుద్యోగులుగా మిగిలారని ఎద్దేవా చేశారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా.. ప్రజల ఆగ్రహంతో పాటు వేంకటేశ్వర స్వామి ఆగ్రహం కూడా వారిపై పడిందన్నారు. ధార్మిక క్షేత్రాన్ని ధనార్జన క్షేత్రంగా మార్చేశారని, టార్గెట్ తిరుమలతో వైసీపీ నాయకులు పనిచేస్తున్నారని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేని వైసీపీ ఆధారాలు లేకుండా అసత్య ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. గోశాల నుంచి గోవిందుడి వరకు వైసీపీ నాయకులు ఆధారాలు సృష్టించి తమపై అపచారం మోపుతున్నారని భానుప్రకాశ్ రెడ్డి ఆరోపించారు.పరకామణి విషయంలో చెట్టుకింద పంచాయతీ చేశారని, జగన్‌కు ఆలయ ప్రతిష్ఠ గురించి తెలుసా అని ప్రశ్నించారు భానుప్రకాశ్. హిందువుల మనోభావాలు అంటే అంత దిగజారుడు ఆలోచనలా అని మండిపడ్డారు. గతంలో వేంకటేశ్వర స్వామితో పెట్టుకున్న వారు మాడి మసయ్యారని, దేశ ద్రోహం ఎంత తప్పో స్వామి ద్రోహం కూడా అంతే తప్పని ఆయన వ్యాఖ్యానించారు. చట్టంలోని లొసుగులతో వైసీపీ నాయకులు విర్రవీగుతున్నారని భానుప్రకాశ్ విమర్శించారు. మద్యం బాటిళ్లు తీసుకెళ్లి టీటీడీ మీద, ధర్మకర్తల మీద నెట్టడం ఎంతవరకు సమంజసమని భూమన కరుణాకర్ రెడ్డిని ప్రశ్నించారాయన. ఆధారాలతో సహా చట్టపరిధిలో శిక్షిస్తామని హెచ్చరించారు. పంచభూతాలు కూడా వైసీపీ నాయకుల కదలికలను గమనిస్తున్నాయని, పరకామణిలో చోరీ కేసులో దొంగను దాతగా చేసింది వైసీపీ అని విమర్శించారు. వైసీపీ.. థెఫ్ట్‌ను గిఫ్ట్‌గా చేసిందంటూ ఆయన కామెంట్స్ చేశారు.ప్రజలు తన్ని తరిమేయడం ఖాయం..విధాన విషయాలపై చర్చకు రావాలని.. అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు తాము సిద్ధమని భానుప్రకాశ్ రెడ్డి సవాల్ విసిరారు. టీటీడీలో జరిగే ప్రతి అంశం తాడేపల్లి ప్యాలెస్‌తో లింక్ అయిఉందని.. రాబోయే రోజుల్లో పాత్రధారులు, సూత్రధారులు, లబ్ధిదారులు అందరికీ శిక్ష తప్పదని హెచ్చరించారు. ధార్మిక క్షేత్రంలో గతంలో దాపరికాలు ఉండేవని, తాము ప్రతిదీ వెబ్‌సైట్‌లో ఉంచుతున్నామని ఆయన తెలిపారు. 'మీరు(వైసీపీ) నిప్పు ఉప్పు అంటే ఎందుకు దాపరికం' అని ప్రశ్నించారు. అలాగే ముందు వైసీపీ ఇలానే వ్యవహరిస్తే ప్రజలు వారిని తన్ని తరిమేస్తారని బీజేపీ హెచ్చరిస్తోందని అన్నారు. రాబోయే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు.

# గత ప్రభుత్వం అప్పులు చేస్తే మేము అభివృద్ధి చేస్తున్నాం..




పిడుగురాళ్ల:- గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేస్తే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. పట్టణంలోని సోమవారం నిర్వహించిన నూతన మున్సిపల్ కార్యాలయం, ఎన్టీఆర్ విగ్రహం, 'ఐ లవ్ పిడుగురాళ్ల' ఫౌంటైన్ ప్రారంభోత్సవాలకు నారాయణతోపాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరయ్యారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014-19లలో పట్టణం లో మున్సిపల్ బిల్డింగుకు అనుమతిచ్చామని, ఇప్పుడు ప్రారంభించామని చెప్పారు. రూ.4.60 కోట్లతో మున్సిపల్ భవనం, రూ.40 లక్షలతో 'ఐ లవ్ పిడుగు రాళ్ల' ఫౌంటేన్, రూ.9:30 కోట్లతో అభివద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశామని వివరించారు. గత ప్రభుత్వం మున్సిపల్ శాఖలో రూ.4 వేల కోట్లను మళ్లించిందని, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులకు మ్యాచింగ్

ఇవ్వకపోవడంతో ఏషియన్ ఇన్ఫ్రా, అమృత భారత్, స్వచ్ఛభారత్ తదితర నిధులు వెనక్కి వెళ్ళిపోయాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని వెనక్కు తెచ్చిందన్నారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల మున్సిపాలిటీలకు తాగునీటి సరఫరాకు రూ.300 కోట్లు మంజూరు చేశామని, త్వరలో డ్రెయిన్లు నిర్మాణానికి నిధులిస్తామని తెలిపా రు. ఎంపీ మాట్లాడుతూ రూ.వెయ్యి కోట్లతో కొండమోడు-పేరేచర్ల రహదారిని డిసెంబర్ కల్లా పూర్తి చేస్తామన్నారు. రూ.50 కోట్లతో పిడుగురాళ్లలో ఆర్ఓబి నిర్మిస్తున్నామన్నారు. యుఎడిఎఫ్ నిధులతో ఉగాది నుండి తాగునీటి సరఫరాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక గురజాల నియోజకవర్గంలో రూ.219 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశామని, గురజాల, దాచేపల్లి మున్సిపాలిటీలకు నూతన భవనాలను త్వరలోనే నిర్మిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో రూ.550 కోట్లతో గ్రామాల్లో తాగునీటి సరఫరా, సిసి రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పిడుగురాళ్ల బైపాస్‌లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని మంత్రి రవికుమార్‌ను కోరారు. అద్దంకి -- నార్కెట్‌పల్లి హైవేకు కాసు బ్రహ్మానందరెడ్డి పేరును తొలగించి కన్నెగంటి హనుమంతు పేరును పెడుతున్నామని ప్రకటించారు. టిటిడి బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ తాను, యరపతినేని శ్రీనివాసరావు మినహా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసినవారు లేరన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, నాగార్జున సాగర్ కుడికాల్వ చైర్మన్ పి.కాంతారావు, నియోజకవర్గ పరిశీలకులు కె.రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు వెంకట సుబ్బారావు, బడే జానీ పాల్గొన్నారు.

# యుద్ధ కళల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు దక్కడంపై మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు

3 దశాబ్దాల కఠోర సాధన, పరిశోధన, అంకితభావానికి నిదర్శనంగా జపాన్ కు చెందిన గోల్డెన్ డ్రాగెన్ సంస్థ ద్వారా టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ టైటిల్ దక్కడంపై మంత్రి దుర్గేష్ హర్షం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ కు మార్షల్ ఆర్ట్స్ (యుద్ధ కళలు) రంగంలో అత్యంత అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన చూపిన క్రమశిక్షణ, సాధన, పరిశోధన, అంకితభావానికి నిదర్శనంగా జపాన్ కు చెందిన గోల్డెన్ డ్రాగెన్ సంస్థ ద్వారా టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ బిరుదు దక్కడం పట్ల ప్రత్యేక అభినందనలు తెలిపారు.సినిమాలు, రాజకీయాల్లోకి ప్రవేశించకముందే పవన్ కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్‌పై ప్రత్యేక మక్కువ పెంచుకున్నారని, చెన్నైలో కరాటే,వివిధ యుద్ధ కళలపై ఆయన చేసిన కఠోర సాధన నేడు ఈ అరుదైన ఘనతకు పునాది వేసిందని వివరించారు. పురాతన జపనీస్ కత్తిసాము కళ అయిన 'కెంజుట్సు'లో జనసేనాని పవన్ కళ్యాణ్ అధికారికంగా ప్రవేశం పొందడం విశేషమని, తమ్ముడు, ఖుషి, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, అన్నరం, ఇటీవల విడుదలైన ఓజీ చిత్రాల్లో ఈ తరహా కళలను ప్రదర్శించారని గుర్తుచేశారు. ప్రపంచస్థాయిలో అత్యంత క్లిష్టమైనదిగా భావించే ఈ విద్యలో ఆయన సాధించిన ప్రగతి గర్వకారణమన్నారు. మూడు దశాబ్దాల పాటు ఒక విద్య పట్ల నిలకడగా, అంకితభావంతో సాధన చేయడం ఆయనలోని పట్టుదలకు, క్రమశిక్షణకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ కొనియాడారు.రాజకీయాల్లోనూ, సినిమాల్లోనూ బిజీగా ఉంటూనే తనకిష్టమైన యుద్ధ కళల్లో నిరంతరం సాధన చేస్తూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిత్వానికి నిదర్శనమని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది కేవలం ఆయనకు మాత్రమే కాకుండా, తెలుగు రాష్ట్రాలకే గర్వకారణమని, యువతకు ఆయనో గొప్ప స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు. ఓ వైపు సినిమా రంగంలో, శాస్త్రీయ యుద్ధకళల్లో, యుద్ధ తత్వ శాస్త్రాలను అంతర్జాతీయ వేదికపై సమన్వయం చేయగల అతికొద్ది మంది భారతీయ ప్రముఖుల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక స్థానం సంపాదించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిమానులు రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీలో యోగి ఆదిత్యనాథ్ ట్రీట్మెంట్



సరైన ట్రీట్మెంట్ ఇస్తే కానీ కొందరు దానికి రారు. అయితే అటువంటి ట్రీట్మెంట్ ఇచ్చే క్రమంలో చాలా పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఉత్తరప్రదేశ్లో యోగి ఆదిత్యనాథ్ సైతం అటువంటి ట్రీట్మెంట్ ఇచ్చారు. గ్యాంగ్ స్టర్స్ తో పాటు రౌడీ షీటర్ లను ఏరి పారేశారు. ఈ క్రమంలో పొలిటికల్ గా కూడా కొన్ని రకాల పరిణామాలు చోటు చేసుకున్నాయి. అయితే ఉత్తరప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రంలో సంఘవిద్రోహశక్తులను ఏరిపారేయడం అంటే చిన్న విషయం కాదు. అయితే అటువంటి ట్రీట్మెంట్ ఏపీలో కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల అభిప్రాయపడ్డారు. అయితే ఇప్పుడు పోలీసుల దూకుడు చూస్తుంటే మాత్రం అటువంటి పరిస్థితి కనిపిస్తోంది. ఏకంగా రాజకీయం మాటున ఉన్న రౌడీ షీటర్లకు అటువంటి ట్రీట్మెంట్ ఇవ్వడం ప్రారంభించారు పోలీసులు. గుంటూరు జిల్లాలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో నిర్వహించిన పోలీస్ మార్కు కౌన్సిలింగ్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. హింసాత్మక డైలాగులతో ఇటీవల రప్పా రప్పా డైలాగ్ పీక్స్ కు చేరింది. గంగమ్మ జాతరలో పొట్టేళ్లుకు బలి ఇచ్చినట్టు అంటూ పుష్ప సినిమాలో ఒక డైలాగ్ ఉంది. దానిని పట్టుకొని ఇప్పుడు ఒక రాజకీయ పార్టీ హల్చల్ చేస్తోంది. అధినేత పుట్టినరోజు అయినా.. పార్టీ కార్యక్రమం అయినా ఆ స్లోగన్ వినిపించడం ప్రారంభించింది. మరోవైపు గర్భిణీలను కాలితో తన్నడం, కార్లతో మనుషులను గుర్తించడం వంటి ఘటనలు జరుగుతున్నాయి. అయితే అన్ని వేళల్లో పోలీసులు ఉండరు. అందుకే పోలీసు పరమైన ట్రీట్మెంట్ ఇస్తే పరిస్థితి అదుపులోకి వస్తుందని భావించారు. అందుకే గుంటూరు పోలీసులు వినూత్నంగా ఆలోచించారు. సాధారణ కౌన్సిలింగ్కు పిలిచారని భావించిన రౌడీషీటర్లకు అక్కడకు వచ్చేసరికి షాక్ తగిలింది. వందమంది రౌడీషీటర్లతో పరేడ్.. గుంటూరులోని లక్ష్మీపురం ఎన్టీఆర్ స్టేడియం నుంచి మదర్ థెరీసా విగ్రహం వరకు రౌడీషీటర్లతో పరేడ్ నిర్వహించారు. చెప్పులు లేకుండా నడిరోడ్డుపై నడిపిస్తూ చేసిన ఈ ప్రదర్శన రౌడీయిజంపై పోలీసుల ఉక్కు పాదానికి నిదర్శనంగా నిలిచింది. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఏపీ పోలీసులు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేయగలిగారు. ఇదంతా యోగి ఆదిత్యనాథ్ ట్రీట్మెంట్ అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఏపీవ్యాప్తంగా రౌడీ షీటర్లకు ఇటువంటి ట్రీట్మెంట్ ఇచ్చేందుకు పోలీస్ శాఖ సిద్ధపడుతోంది. మొత్తానికైతే శాంతిభద్రతల పరిరక్షణలో ఇదో కీలక పరిణామమే.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చుండూరు మండలం

ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా చుండూరు మండలం వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిందిప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితుల వైద్య ఖర్చుల బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు గారి రిఫరెన్స్ లెటర్ ద్వారా జవీ=ఖీ కార్యాలయానికి పంపించగా, పరిశీలన అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో సహాయం మంజూరు చేయబడింది.

వలివేరు

1.వలివేటి మనోజ్ కుమార్ గారికి 25,480/-

వేటపాలెం

2గుమ్మా కోటేశ్వరమ్మ గారికి 41,112/-

అంబేద్కర్ నగర్

3.గొల్ల సుకన్య గారికి 40,800/-

ఆలపాడు

4.మాతంగి సారమ్మ గారికి రూ. 1,22,220/-మున్నంగివారిపాలెం


5.మడసాని శివ గారికి రూ.20,524/-పెద్దగాదెలవర్రు
6.ఇనంపూడి పార్వతి గారికి రూ.1,19,385/-మోదుకూరు
7.మరూరి అంజన్నకుమారి గారికి రూ.75,000/-చినపరిమి
8.చొప్పర కోటయ్య గారికి రూ.44,591/-చినపరిమి
9.ఇరపాని ధనలక్ష్మి గారికి రూ.31,843/-చినపరిమి
10.అవుతు సంజీవ రెడ్డి గారికి రూ.59,696/-



ఈ సందర్భంగా మొత్తం 10 మందికి రూ.5,80,651/- మంజూరైన మొత్తాన్ని లబ్ధిదారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో మాజీ మంత్రి & వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు గారు స్వయంగా అందజేశారు.

# విజయవాడ పశ్చిమ బైపాస్ పై కీలక అప్డేట్..

ఏపీలోని విజయవాడ మీదుగా ప్రయాణాలు సాగించే చెన్నై, కోల్ కతా మార్గాల ప్రయాణికుల సౌలభ్యం కోసం నిర్మిస్తున్న పశ్చిమ బైపాస్ పై మరో కీలక అప్డేట్ వచ్చేసింది. ఇప్పటికే గుంటూరు జిల్లాలోని కాజా నుంచి విజయవాడ ను టచ్ చేయకుండా ఏలూరువైపు రాకపోకలు సాగించే వారి కోసం రోడ్డు అందుబాటులోకి వచ్చేసింది. దీంతో రెండో వైపు అంటే ఏలూరు వైపు నుంచి గుంటూరు వైపుకు ప్రయాణాలు చేసే వారి కోసం రోడ్డు పనులు ఇవాళ మొదలయ్యాయి.గుంటూరు జిల్లాలోని మంగళగిరి మండలం కాజా వద్ద పశ్చిమ బైపాస్ రోడ్డు పనులు ఇవాళ ప్రారంభమయ్యాయి. ఇవాళ చీనా× ప్రాంతీయ అధికారి ఆర్ కే సింగ్ పూజలు చేసి ఈ పనులు ప్రారంభించారు. మార్చి నాటికి రెండువైపులా రోడ్డును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తామని ఆయన తెలిపారు. తాత్కాలికంగా కాజా నుంచి ఒకవైపు వాహనాలను అనుమతి ఇస్తున్నట్లు ఆయన







వెల్లడించారు. అదే సమయంలో టోల్ గేట్ ఫీజుల వసూలుపైనా ఆయన క్లారిటీ ఇచ్చేశారు.విజయవాడ పశ్చిమ బైపాస్ పై రెండు వైపులా పూర్తిస్థాయిలో పనులు పూర్తయి అందుబాటులోకి వచ్చే వరకూ వాహనదారుల నుంచి టోల్ ఫీజులు వసూలు చేయట్లేదని ఆయన వెల్లడించారు. రెండు వైపులా రోడ్డు అదుబాటులోకి వచ్చాకే టోల్ వసూలు చేస్తామని తెలిపారు. దీంతో ప్రస్తుతానికి గుంటూరు వైపు నుంచి ఏలూరు వైపుకు ప్రయాణాలు సాగించేందుకు అందుబాటులోకి వచ్చిన రోడ్డుపై వెళ్లే వారికి దీంతో ప్రయోజనం చేకూరబోతోంది. అలాగే మార్చిలో రెండో వైపు రోడ్డు అందుబాటులోకి వచ్చే వరకూ ఆ రోడ్డుపైనా టోల్ ఫీజు బాధలు ఉండవు.

## సంక్రాంతి వేళ వైఎస్, జగన్ పై ఐవీఆర్ఎస్ కాల్స్..!

ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ఏపీలో ప్రజలకు ఫోన్లు చేసి దివంగత సీఎం వైయస్ రాజశేఖరరెడ్డి, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేయని తప్పులను చేశారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్సీపీ నేత పుత్తా శివశంకర్ రెడ్డి ఆరోపించారు. రాజకీయంగా జగన్ ను ఎదుర్కోలేక, ప్రజల్లో నిలదొక్కుకోలేక, ఈ ప్రభుత్వ విధానాలు ప్రజలకు నచ్చకపోవడంతో ప్రజల వ్యతిరేకత నుంచి తప్పించుకునేందుకు తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామిని రాజకీయ ఎజెండాగా మార్చుకున్నారని విమర్శించారు. అందుకే హిందువులను, హిందూ సంస్థలను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొడుతున్నారన్నారు.చంద్రబాబు





ఐవీఆర్ఎస్ కాల్స్‌ను పరిశీలిస్తే వాస్తవాలు స్పష్టంగా కనిపిస్తాయని శివశంకర్ రెడ్డి తెలిపారు. 2007లో వైయస్ రాజశేఖరరెడ్డి జీవో ఇచ్చి ఏడు కొండలు పూర్తిగా టీటీడీ ఆధీనంలోనే ఉంటాయని స్పష్టంగా చెప్పారని, గుళ్ళు, స్వామివారి విగ్రహాలు కూల్చింది చంద్రబాబే అని ఆయన ఆరోపించారు. రామతీర్థంలో రాముడి తల నరికిన వ్యక్తికి ఈ కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 5 లక్షలు ఇచ్చిందని, దీన్ని బట్టి హిందువులను ఎవరు రెచ్చగొడుతున్నారో, ఎవరు ప్రోత్సహిస్తున్నారో ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు.రథం కాల్చిన ఘటనపై వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సీబీఐ విచారణకు ఆదేశించారని, వైయస్ఆర్‌సీపీ ఐదేళ్ల పాలనలో ఎన్ని గుళ్లు నిర్మించారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని

వెల్లడించారు. కృష్ణా పుష్కరాల పేరుతో చంద్రబాబు 40 గుళ్లు కూల్చితే, వాటిని జగన్ పునఃనిర్మించారన్నారు.

# భారీగా పెరిగిన మిర్చి ధరలు



గుంటూరు మిర్చి యార్డులో ధరలు భారీగా పెరిగాయి. యార్డుకు కొత్త సరుకు రావడం, ఈ ఏడాది సాగు విస్తీర్ణం తగ్గి దిగుబడులు కూడా తగ్గుతాయన్న సమాచారంతో వ్యాపారులు కొత్త సరుకు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. కర్నూలు, కడప, అనంతపురం నుంచి మిర్చి బస్తాలు వస్తున్నాయి. గత నెలలో క్వింటాళ్‌కు రూ.3 వేలు పెరగా ఈనెల మొదటి వారం నుంచి ధరలు మరింత పెరిగాయి. గత రెండు నెలల క్రితం ఉన్న ధరల కంటే కనీసం క్వింటాళ్‌కు రూ.5 వేల పెరిగాయి. మంగళవారం యార్డుకు 44,140 బస్తాలు సరుకు రాగా పాత నిల్వలతో కలిపి 50,136 బస్తాలు అమ్ముడుపోయాయి. ఇంకా 7,187 బస్తాలు నిల్వ ఉన్నాయి. నాన్ ఎసి కామన్ వెరైటీల్లో గరిష్ట ధర క్వింటాళ్ రూ.20 వేలు, కనిష్ట ధర రూ.13 వేలు లబిస్తుంది. తేజ, బాడిగ వెరయిటీ కూడా ఇదే ధరలు వస్తున్నాయి. ఆర్మూర్ రకం కనిష్ట ధర రూ.12 వేలు, గరిష్టంగా రూ.14 వేలు ధర వచ్చింది. గతేడాది సరుకు కోల్డ్ పస్టోరేజిల్లో నిల్వ ఉంది. ఈ సరుకు కూడా ధరలు పెరిగాయి. ఎసి వెరైటీల్లో 334 రకం కనిష్ట ధర రూ.12 వేలు, గరిష్ట ధర రూ.18,400, నెంబరు 5 రకం రూ.13 వేలు–18 వేలు, 341రకం రూ.13 వేలు–గరిష్టంగా రూ,.19 వేలు, సూపర్–10 రకం కనిష్ట ధర రూ.13,500, గరిష్ట ధర రూ.18,800 ధర లభించింది. ఎసి స్పెషల్ వెరైటీల్లో తేజ రూ.11 వేలు కనిష్ట ధర కాగా గరిష్ట ధర రూ.15 వేలు బాడిగ రూ.12 వేలు–17,500 ధర పలికింది. మొత్తంగా అన్ని రకాలకు ధరలు పెరిగాయని అధికారులు తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు వరకు మిర్చి ధరలు ఏమాత్రం ఆశాజనకంగా లేక రైతులు నష్టపోయారు. ఈఏడాది మిర్చి సాగు కూడా భారీగా ధరలు పడిపోయాయి. దీంతో ఈ ఏడాది ఉమ్మడి గుంటూరు జిల్లాలో మిర్చి సాగు విస్తీర్ణం తగ్గింది. అంతేగాక సాగులో కూడా ఆలస్యమైంది. దీంతో ఫిబ్రవరి నుంచి గుంటూరు,పల్నాడు జిల్లాల నుంచి సరుకు రావడం ప్రారంభం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏటా 1.65 లక్షల ఎకరాల విస్తీర్ణంలో మిర్చి సాగు చేయాల్సి ఉండగా ఈ ఏడాది పల్నాడు జిల్లాలో 1.10 లక్షల ఎకరాలు, గుంటూరు జిల్లాలో 25 వేల ఎకరాలు మాత్రమే సాగు చేశారు. దాదాపు 30 వేల ఎకరాల్లో మిర్చి సాగు తగ్గింది. అంతేగాకుండా ఈ ఏడాది ఆదిలోనే మిర్చికి నల్లతామర, జెమినీ వైరస్ తెగుళ్లుసోకడం వల్ల పంట దిగుబడి ఏమేరకు చేతికి వస్తాయన్న అంశంపై రైతులు ఆందోళనలో ఉన్నారు.

# గరళమే!

కడప :–కడప అన్నమయ్య జిల్లాలో తాగునీటి కాలుష్యం పెరిగిపోతోంది. సెం ట్రల్ అండర్ గ్రౌండ్ వాటర్ బోర్డు తాగునీటి నాణ్యతపై డేంజర్‌జోన్ జిల్లాల జాబితాను విడుదల చేసింది. రాష్ట్రంలోని శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల సరసన అన్నమయ్య జిల్లా పేరు కనిపించడం విస్మయానికి గురిచేసింది. మూడు జిల్లాల్లోని డేంజర్ జోన్ జాబితాలో చేరిన 16 గ్రామాల్లో అన్నమయ్య జిల్లాలోని ఆరు గ్రామాలు ఉండడం కలకలం రేపుతోంది. తాగునీటిలో ప్రమాదకర కాలుష్య కారకాలు ఉన్నాయనే సంగతి తాజాగా వెలుగులోకి వచ్చినప్పటికీ బాధ్య తాయుత మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించడం ఏమిటనే వాదన సర్వత్రా వినిపిస్తోంది. జిల్లాలో కాలుష్యభూతం జడలు విరబో సుకుంటోంది. ఫలితంగా జిల్లాలోని



411 పంచాయతీల పరిధిలో సుమారు 5,643 గ్రామాల్లో క్రమేణా కాలుష్యం పెరుగుతోందనే వాదన వినిపిస్తోంది. యురేనియం హాట్‌స్పాట్ కేంద్రాలివే..జిల్లాలోని ఆరు గ్రామాలు యురేనియం హాట్‌స్పాట్ కేంద్రాలు ఉన్నట్లు సిజిడబ్ల్యుబి నివేదిక పేర్కొంది. రాయచోటి, రాజంపేట నియో జకవర్గాల పరిధిలోని గాలివీడు, చినమండెం, బోరెడ్డిగారిపల్లి, సానిపాయ, బసినికొండ, చింతపర్తి గ్రామాల్లోని తాగునీటిలో యురేనియం కలుషిత కార కాలు గణనీయమైన మోతాదులో ఉన్నట్లు వెల్లడించడం ఆందోళన కలిగిస్తోంది. మొక్కుబడి పరీక్షలే! జిల్లాలో తాగునీటి నాణ్యత పరీక్షలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. ఏటా వర్షాకాలంలో రెండు దఫాలుగా పరీక్షలు నిర్వహించడానికి పరిమితమవుతున్నారు. పిహెచ్, ఇసి, డిజాల్వ్‌డ్ సాలిడ్స్, ఆల్కలైనిటీ, ఫ్లోరైడ్, క్లోరైడ్, టర్బిడిటీ, క్లోరినేషన్, డిస్ ఇన్ ఫెక్షన్ వంటి సాధారణ పరీక్షలను సైతం మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం



12.01.2026 సోమవారం ఉదయం రాష్ట్ర సచివాలయము నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ : శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అన్ని జిల్లాల కలెక్టర్లు తో అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్., జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్,ఐ. పి.ఎస్.,జాయింట్ కలెక్టర్ భావన,ఐ. ఏ.ఎస్., డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, డి యం & హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ,జిల్లా స్కిల్ డేవేలెప్మెంట్ అధికారిణి మాధవి,జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారిణి అర్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్, హాల్.బాపట్ల జిల్లా...




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తర్వుల మేరకు,ఆదివారం ఉదయం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాపట్ల వారి అద్వర్యం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ వడ్డే ఓబన్న గారి 219 వ జయంతి సందర్భంగా వడ్డే ఓవన్న గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.,ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ అంజమ్మ, జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు వేణు, జిల్లా బి సి సంక్షేమ మరియు సాధికారత అధికారిణి కుమారి శివలీలా, ఉప కలెక్టర్ లవన్న,డి పి ఓ.యల్.ప్రభాకర రావ్,డి యం ఓ హెచ్ ప్.డాక్టరు విజయమ్మ,సివిల్ సప్లైస్ డి యం.శ్రీలక్ష్మి,డ్వామా పి డి,విజయలక్ష్మి, డి సి హెచ్ ఎస్.డాక్టర్ పద్మావతి, గృహ నిర్మాణ సంస్థ పి డి.వెంకటేశ్వరరావు, డి ఎస్ ఓ.బాషా, జిల్లా మైన్స్ ఏ డి. రామచంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు జిల్లాలోని బి సి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# —— సురక్షిత ప్రయాణానికి – హెల్మెట్ తప్పనిసరి ——



సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి అని మంగళగిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి. బాల కృష్ణ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా మంగళగిరిలో హెల్మెట్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా ధరించాలని, తద్వారా ప్రమాదాలలో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడుటకు అవకాశం ఉందని చెప్పారు. తీవ్రమైన రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది బాధితులు హెల్మెట్ ధరించకపోవడం వల్లే తలకు తీవ్ర గాయాలై ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. హెల్మెట్ అనేది కేవలం ఒక చట్టపరమైన నిబంధన మాత్రమే కాదని, అది ఒక ప్రాణరక్షణ కవచం అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు, హెల్మెట్ తలకు తగిలే దెబ్బ తీవ్రతను తగ్గిస్తుందని, మెదడుకు గాయం కాకుండా రక్షిస్తుందన్నారు. హెల్మెట్ పెట్టుకోవడానికి పట్టే ఆ ఒక్క సెకను మీ జీవితకాలపు భద్రతను నిర్ధారిస్తుందన్నారు. జరిమానాల నుండి తప్పించుకోవడానికే కాకుండా, "మీ కుటుంబం కోసం, మీరు క్షేమంగా ఇంటికి చేరుకోవడాని హెల్మెట్ ధరించండి" అని పిలుపునిచ్చారు. హెల్మెట్ ధరించే వారు హెల్మెట్ బెల్టును విధిగా అమర్చాలని ఆయన స్పష్టం చేశారు.

# వైభవ్ సూర్యవంశీ మరో ప్రపంచ రికార్డ్



గత ఏడాది జరిగిన ఐపీఎల్ లో రాజస్థాన్ జట్టు తరఫున ఆడాడు వైభవ్ సూర్య వంశీ. నూనూగు మీసాలు కూడా రాకముందే సెంచరీ చేశాడు. తద్వారా ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. సూర్య వంశీ చేసిన ఆ సెంచరీ అదృష్టవశాత్తు నమోదయిందని అందరూ అనుకున్నారు. కానీ, అది అదృష్టవశాత్తు కాదని.. దాని వెనుక కఠోర శ్రమ ఉందని నిరూపించాడు వైభవ్ సూర్య వంశీ.డొమెస్టిక్ క్రికెట్ లో సత్తా చూపించిన ఈ బిహారీ సంచలనం.. ఇప్పుడు అండర్ 19 సిరీస్ లో కూడా అదరగొడుతున్నాడు. ప్రస్తుతం బెనోని వేదికగా జరుగుతున్న అండర్ 19 సిరీస్లో వైభవ్ సూర్య వంశీ ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నాడు. దక్షిణాఫ్రికా జట్టుతో జరుగుతున్న ఈ సిరీస్లో భారతి ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్లు గెలిచింది. సిరీస్ కూడా సొంతం చేసుకుంది. నాన్న మాత్రమే మూడవ మ్యాచ్ బుధవారం జరుగుతోంది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడిపోయిన భారత జట్టు ముందుగా బ్యాటింగ్ చేసింది. వైభవ్ సూర్య వంశీ రెచ్చిపోవడంతో భారత్ 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 393 పరుగుల స్కోరు నమోదు చేసింది. సారథిగా వ్యవహరిస్తున్న సూర్య వంశీ 74 బంతుల్లో 9 ఫోర్లు, పది సిక్సర్ల సహాయంతో 127 పరుగులు చేశాడు. తద్వారా విధ్వంసానికి మారుపేరుగా నిలిచాడు. వేదాంత త్రివేది 34, మహమ్మద్ ఇషాన్ 28లి, హేనీల్ పటేల్ 19లి, అభిజ్ఞాన్కుందు 21 పరుగులు చేశారు. తొలి వికెట్ కు వైభవ్, ఆరోన్ 227 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించారు. ఈ సెంచరీ ద్వారా వైభవ్ వరల్డ్ రికార్డ్ సృష్టించాడు. ఆయుష్ మాత్రే గైర్హాజరు కావడంతో.. ఈ సిరీస్ కు తొలిసారిగా



నాయకత్వ బాధ్యతలు అందుకున్నాడు వైభవ్. యూత్ వన్డే క్రికెట్లో సెంచరీ చేసిన.. అత్యంత చిన్న వయసున్న అండర్ 19 సారథిగా ఘనత సృష్టించాడు. కేవలం 14 సంవత్సరాల వయసులోనే అతడు ఈ రికార్డు సృష్టించడం విశేషం.ఎడమచేతి వాటం బ్యాటింగ్ తో వైభవ్ సూపర్ మేన్ తరహాలో పరుగులు తీస్తాడు. ఫోర్లు కాకుండా, సిక్సర్లే లక్ష్యంగా బ్యాటింగ్ చేస్తాడు. అందువల్లే అతడు విధ్వంసానికి పరాకాష్టగా ఆడుతుంటాడు. ఫలితంగా అండర్ 19 లో అత్యంత ప్రమాదకరమైన ఆటగాడిగా పేరు తెచ్చుకున్నాడు. స్వదేశంలోనే కాదు, విదేశాలలో కూడా వైభవ్ బీభత్సంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. వేదిక మాత్రమే మారుతుందని.. తన బ్యాటింగ్ ఒకే తీరుగా ఉ ంటుందని అతడు నిరూపిస్తున్నాడు. ఇతడు గనుక టీమిండియాలోకి వస్తే.. పరుగుల ప్రవాహం కాదని సునామీ నమోదు అవుతుందని మాజీ క్రికెటర్లు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు ఇటీవల తనకు ఇష్టమైన మటన్ తినడం మానేశాడు. తద్వారా బరువు తగ్గి నాజూకుగా కనిపిస్తున్నాడు.

# సూర్య కుమార్ యాదవ్ ఫామ్ లేమి..



టి20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత టీమిండియా పొట్టి ఫార్మాట్ లో ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. ఆస్ట్రేలియా నుంచి మొదలు పెడితే దక్షిణాఫ్రికా వరకు ప్రతి జట్టు మీద టీమ్ ఇండియా అద్భుతమైన విజయాలు సాధించింది. స్వదేశం, విదేశం అని తేడా లేకుండా సత్తా చూపించింది. సూర్య కుమార్ యాదవ్ నాయకత్వంలో టీమిండియా అన్ని రంగాలలో అద్భుతమైన ప్రతిభ చూపి.. అదరగొట్టింది.సారథిగా సూర్య కుమార్ యాదవ్ జట్టును ముందుండి నడిపిస్తున్నప్పటికీ.. ఆటగాడిగా మాత్రం విఫలమవుతున్నాడు. 2025లో సూర్యకుమార్ అత్యంత దారుణంగా ఆడాడు. 19 ఇన్నింగ్స్ లలో 123.16 స్ట్రైక్ రేట్తో 218 పరుగులు మాత్రమే చేశాడు. వాస్తవానికి మేనేజ్మెంట్ అతడి నుంచి ఇటువంటి ఇన్నింగ్స్ లు ఆశించడం లేదు. అతనికి వరుసగా అవకాశాలు ఇస్తున్నప్పటికీ సద్వినియోగం చేసుకోలేకపోతున్నాడు. దీంతో ఆ ప్రభావం మిగతా ప్లేయర్ల మీద పడుతుంది.ఫిబ్రవరి 7 నుంచి మన దేశం వేదికగా టి20 వరల్డ్ కప్ ప్రారంభం కాబోతోంది.. దీనికి సంబంధించి ఇప్పటికే మేనేజ్మెంట్ జట్టును ప్రకటించింది. ఈ నేపథ్యంలో సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీ పై నమ్మకం ఉంచిన మేనేజ్మెంట్.. అతడికే సారధ్య బాధ్యతలు అప్పగించింది. మన దేశం వేదికగా టి20 వరల్డ్ కప్ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో.. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ పాంటింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు.

MOVIE BOX

చిత్రాల్లో సిత్రాలు

# మెగాస్టార్ “మన శంకర వరప్రసాద్ గారు”

మెగాస్టార్ చిరంజీవి నటించిన “మన శంకర వరప్రసాద్ గారు” ఈరోజు (జనవరి 12, 2026) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అపజయమే ఎరుగని దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకుపోతోంది. వింటేజ్ బాస్ ఈజ్ బ్యాక్ అంటూ అభిమానులు పండగ చేసుకుంటున్నారు. మొత్తానికి మరోసారి తన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో చిరు – అనిల్ కాంబో ప్రేక్షకులను అలరించాడన్న అభిప్రాయం వినిపిస్తోంది. థియేటర్లలో అభిమానుల పూనకాలతో సినిమా సందడి నెలకొన్న ఈ సమయంలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకోవడం అందరినీ కలచివేసింది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతంలో ఉన్న అర్జున్ థియేటర్‌లో ఈ సినిమా చూస్తున్న ఓ అభిమాని గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఉదయం 11:30 గంటల షోకు మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని అయిన ఆనంద్ కుమార్ (రిటైర్డ్ ఏఎస్సై) థియేటర్‌కు వచ్చారు. సినిమా ప్రారంభమైన తర్వాత ఉత్సాహంగా సాగుతున్న సమయంలో ఆయన అకస్మాత్తుగా సీట్లోనే కుప్పకూలిపోయారు. ఈ ఘటనను గమనించిన పక్కన ఉన్న ప్రేక్షకులు వెంటనే థియేటర్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన యాజమాన్యం, ఆనంద్ కుమార్‌ను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ప్రాథమికంగా తీవ్రమైన గుండెపోటే మరణానికి కారణమని వైద్యులు వెల్లడించారు. పోలీసుల సమాచారం ప్రకారం.. ఆనంద్ కుమార్ పోలీస్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందారు. చిరంజీవి సినిమాలంటే ఆయనకు విపరీతమైన అభిమానం ఉండేదని.. అందుకే మొదటి షోకే సినిమా చూడటానికి వచ్చారని కుటుంబ సభ్యులు తెలిపారు. అభిమాన హీరో సినిమాను వెండితెరపై చూస్తూ ఆనందంగా గడపాల్సిన క్షణాల్లోనే ఆయన ఇలా ప్రాణాలు కోల్పోవడం అందరినీ తీవ్రంగా కలిచివేసింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న






కూకట్‌పల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మరణానికి గల ఖచ్చితమైన కారణం వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతోంది. సోషల్ మీడియాలో కూడా ఈ ఘటనపై సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు సినిమా ఘన విజయం అభిమానులను ఆనందంలో ఉంచితే.. మరోవైపు ఈ విషాద ఘటన టాలీవుడ్ వర్గాల్లోనూ, అభిమానుల్లోనూ తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోంది.

## నిజ జీవిత ఘటనల ఆధారంగా రిమ్‌జిము..

1990ల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకున్న సంఘటనల ఆధారంగా హేమ సుందర్ దఅబశ్రీశ్రీర్శఅబశ్రీశ్రీకఅబశ్రీశ్రీత్వంలో తెరకెక్కుతున్న చిత్రం “రిమ్‌జిము. ‘అస్లీదమ్మ’ అనే ట్యాగ్‌లైన్‌తో సినిమా రూపొందుతున్న ఈ చిత్రంలో అజయ్ వేద్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఈ మూవీలో ఒక కీలక పాత్రలో నటించడమే కాకుండా.. సినిమాలోని రెండు పాటలను సైతం ఆలపించడం విశేషం. ఈ పాటలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అలానే వ్రజన హీరోయిన్‌గా కనిపించనుండగా.. సహాయక పాత్రల్లో బిత్తిరి సత్తి, రాజ్ తిరందాసు అలరించనున్నారు. జి. సచేతన్ రెడ్డి, డా. మానస, శ్రీనివాసరావు కలిసి ఏపీ సినిమాస్, సి విజువల్స్ పతాకాలపై ఈ చిత్రాన్ని నిర్మించారు. స్నేహం, ప్రేమ కథగా రూపొందుతున్న ఈ సినిమా.. ఆ కాలపు సామాజిక పరిస్థితులను, యువతలోని అశాంతిని చక్కగా ప్రదర్శిస్తుందని మూవీ యూనిట్ వెల్లడించింది. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. హేమ సుందర్ ఈ




చిత్రానికి దర్శకత్వం వహించడంతో పాటు కథ, స్క్రీన్‌ప్లేను అందించారు. చిత్రీకరణ తుది దశకు చేరుకోగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

# ఫోనును వంగి చూస్తే అనేక సమస్యలు.. మరి ఎలా చూడాలి?




ప్రతి ఒక్కరి జీవితంలో ఇప్పుడు మొబైల్ ప్రధాన వస్తువుగా మారిపోయింది. ఇంట్లో నుంచి కార్యాలయ అవసరాల వరకు ఫోన్ లేకుండా గడవడం లేదు. అయితే ఫోన్ మాయలో పడి చాలామంది తమ ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారు. కొందరు అవసరాల కోసం మొబైల్ యూస్ చేస్తే.. మరికొందరు కాలక్షేపం కోసం ఎప్పటికీ చేతిలో ఫోన్ పట్టుకునే ఉంటున్నారు. అయితే ఫోన్ చూసేటప్పుడు ఎవరైనా చేతిలో పట్టుకొని మెడను వంచి చూస్తారు. మరికొందరు చైర్ లో కూర్చుని పైకెత్తి చూస్తారు. అసలు ఫోన్ ఎలా చూడడం మంచిది? వంగి చూడడం వల్ల ఏం జరుగుతుంది..స్మార్ట్ ఫోన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత కమ్యూనికేషన్ కోసం మాత్రమే కాకుండా సమాచారం, ఫోటోలు, వీడియోల కోసం మొబైల్ ను తప్పనిసరిగా వాడుతున్నారు. ఈ క్రమంలో రెండు చేతుల లో మొబైల్ పట్టుకొని మెడను మంచి చూడాల్సివస్తుంది. అయితే ఇలా మెడలు వచినప్పుడు మెడపై ఒత్తిడి ఒక్కసారిగా పెరుగుతుంది. సాధారణంగా తల బరువు 5 నుంచి 6 కిలోల వరకు ఉంటుంది. ఈ తల 30 నుంచి 60 డిగ్రీల వరకు వంగితే 20 నుంచి 27 కిలోల బరువు మెడపై పడుతుంది. దీంతో మెడనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే స్పాండిలైటిస్ వంటి సమస్యలు కూడా ఎదురవుతాయి.

తలను ముందుకు వంచి మొబైల్ చూడడం వల్ల భుజాలు ముందుకు వాలిపోతాయి. దీంతో వెన్నెముకపై ప్రభావం పడుతుంది. దీర్ఘకాలికంగా ఇలాగే చూడడం వల్ల అప్పర్ బ్యాక్ పెయిన్, షోల్డర్ పెయిన్ వస్తువు వెన్నెముక ఆకృతి మారే అవకాశం ఉంటుంది. ఎక్కువసేపు మేడం వంచి మొబైల్ చూడడం వల్ల తలనొప్పి తీవ్రంగా వచ్చే అవకాశం ఉంటుంది.

ఆ తర్వాత ఇది మైగ్రేన్ కు దారితీస్తుంది. అలాగే ఫోన్ పై అత్యధిక రంగులు ప్రచారం అవుతాయి. దీంతోపాటు బ్రైట్నెస్ ఎక్కువగా ఉండే ఫోన్ ను చూడడం వల్ల కళ్ళపై తీవ్రమైన ఒత్తిడి కలుగుతుంది. ఆ తర్వాత కంటి నుంచి మంట ఏర్పడుతుంది. అనుకోకుండానే కళ్ళ నుంచి నీళు రావడం వంటివి జరుగుతాయి. ముందుకు వంగి ఫోన్ చూడడం వల్ల చాతి కుదించబడుతుంది. దీంతో శ్వాస సమస్యలు వచ్చే అవకాశం ఉంటాయి. అలాగే మానసికంగా కూడా సమస్యలు వచ్చే అవకాశం ఉ ంటుంది. అయితే ప్రతి అవసరానికి ఫోన్ తప్పనిసరిగా మారడంతో కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఫోన్ ను చూడాలి. రెండు చేతులు పైకి ఎత్తి కళ్ళ వద్దకు తీసుకువచ్చి చూడాలి. తలను వంచే ప్రయత్నం చేయొద్దు. కుర్చీలో వాంగి కూర్చోకుండా నిటారుగా కూర్చోవాలి. భుజాలు ముందుకు వాల్చకుండా రిలాక్స్ గా ఉండాలి. అదే పనిగా ఫోను చూడకుండా ప్రతి 20 నిమిషాలకు ఒకసారి ఇతర వస్తువులను కూడా చూస్తూ ఉండాలి. మొబైల్ చూస్తున్నప్పుడు చుట్టుపక్కల వెలుతురు ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. మొబైల్ లో ఆటో స్క్రీన్ బైక్ నెస్ పెట్టుకోవడం మంచిది. ఇది వాతావరణానికి అనుకూలంగా బ్రైట్నెస్ వస్తుంది.

# షుగర్ కంట్రోల్‌లో లేకుంటే చర్మంపై ఈ సంకేతాలు



డయాబెటిస్ మన జీవితాన్ని డేంజర్ జోన్ లోకి నెడుతుంది. ఇప్పుడు సమాజంలో జీవన విధానం కారణంగా చాలామంది షుగర్ బాధితులుగా మారుతున్నారు. రక్తంలో అధిక చక్కెర (హై బ్లడ్ షుగర్) సమస్య శరీరంలో ముందుగానే కొన్ని హెచ్చరిక సంకేతాలను ఇస్తుంది. నియంత్రణలేని మధుమేహం మెడ, ముఖం, పాదాలు వంటి భాగాలపై స్పష్టమైన ప్రభావాన్ని చూపుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు మనకు తెలీకుండానే చిన్న రక్తనాళాలు, నరాలకు నష్టం జరుగుతుంది. ఈ నష్టం మొదటగా చర్మం పై పొరలపై కనిపిస్తుంది. చర్మ సమస్యలు డయాబెటిస్ కంట్రోల్ లో లేకుంటే వచ్చే అవకాశం ఉంది. భారతదేశంలో వేడి, తేమ కారణంగా ఈ సమస్య మరింత తీవ్రంగా మారే అవకాశం ఉంటుంది. కుటుంబ చరిత్ర ఉ న్నవారు లేదా స్థూలకాయం ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. డయాబెటిస్ కంట్రోల్ లో లేకుంటే పొడిబారిన చర్మం ఒక సమస్యగా మారుతుంది. ముఖ్యంగా కాళ్లు, చేతులు, మోచేతులు గరుకుగా మారి దురద పెరుగుతుంది. చర్మం పగుళ్ల రావడం కూడా సాధారణంగా జరుగుతుంది. అధిక చక్కెర శరీర కణజాలాల నుంచి ద్రవాన్ని లాగడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమవుతుంది.